


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం, డిసెంబరు 1, 2023

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 10 వెల 4/-

## ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

### వార్త మిర్రర్ ఎడిటర్ బద్దుల శ్రీధర్ యాదవ్



వార్త మిర్రర్ - సంస్థాన్ నారాయణపురం : రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వార్త మిర్రర్ దినపత్రిక సంపాదకులు బద్దుల శ్రీధర్ యాదవ్ కోరారు. మునుగోడు నియోజకవర్గంలోని సమస్త నారాయణపురంలో మల్కాజ్గిరి ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు బద్దుల మురళీ కృష్ణ యాదవ్ తో కలిసి ఆయన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా బద్దుల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఆసక్తి ప్రదర్శిస్తున్నప్పటికీ, పట్టణ ప్రాంత ప్రజలు నిర్లక్ష్యం చేయడమే ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టని అన్నారు. ఎన్నికల్లో రాజకీయ పార్టీలు ధన ప్రవాహం తో ఓట్లు వేయించుకునే సంస్కృతి ప్రజాస్వామ్యానికి ఎంత మాత్రం మంచిది కాదన్నారు.

## ఎమ్మెల్సీ కవితపై ఈసీ సీరియస్.. ఎఫ్ఐఆర్ నమోదు



ఢిల్లీ: తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. పలు చోట్ల నేతలు కోడ్ ఉల్లంఘిస్తూ కామెంట్స్ చేస్తున్నారు. దీంతో, నేతల వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ దృష్టి సారించింది. ఇక, తాజాగా ఎమ్మెల్సీ కవిత, టీపీసీసీ రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఈసీ సీరియస్ అయినట్టు సమాచారం. ఈ క్రమంలో ఎమ్మెల్సీ కవితపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్టు ఆయన తెలిపారు. ఇక, తాజాగా ఎన్నికల సీఈవో వికాస్‌రాజ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రశాంతంగా పోలింగ్ కొనసాగుతోంది. ఈవీఎంల సమస్య వచ్చిన దగ్గర కొత్తవి మార్చాము. అర్బన్ ఏరియాల్లో ఇంకా పోలింగ్ శాతం పెరగాలి.. ఇక నుంచి పెరుగుతుంది అనుకుంటున్నాం. అక్కడక్కడ చిన్న చిన్న ఘర్షణలు జరిగాయి. జరిగిన ప్రతి ఫిర్యాదుపై డీఈవోను రిపోర్ట్ అడిగాం. ఎమ్మెల్సీ కవిత, టీపీసీసీ చీఫ్ రేవంత్ వ్యాఖ్యలపై ఫిర్యాదు వచ్చింది. కవిత వ్యాఖ్యలపై డీఈవోకు ఆదేశాలు ఇచ్చాను. ఆమె వ్యాఖ్యలపై ఎఫ్ఐఆర్ నమోదు అయిందన్నారు. అంతకుముందు కూడా.. రాజకీయ నాయకులు తొందర పడి వ్యాఖ్యలు చేయవద్దు. నేతలు ఎవరూ నిబంధనలు అతిక్రమించవద్దన్నారు.



## చింతమడకలో ఓటేసిన సీఎం కేసీఆర్

సిద్దిపేట రూరల్, నవంబరు 30 : రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గురువారం సిద్దిపేట రూరల్ మండలంలోని చింతమడక గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రతీ ఎన్నికకు సీఎం కేసీఆర్ ఆయన సతీమణి శోభతో కలిసి వారి స్వగ్రామమైన చింతమడకలో ఓటు హక్కును వినియోగించుకుంటారు. ఇదే క్రమంలో ఈ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా చింతమడకలో దంపతులిద్దరూ ఓటు వేశారు. గ్రామ శివారున గల నర్లింగగడ్డ మార్గంలో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ వద్ద హెలికాప్టర్ దిగి, గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ 13లో వారు ఓటు హక్కు వినియోగించుకున్నారు. వారి వెంట ఆర్థిక శాఖ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తన్నీరు హరీశ్‌రావు ఉన్నారు.



## సీరియస్‌గా తీస్కోండి

- మళ్లీ భారత్‌పై కెనడా ప్రధాని ట్రూడో తీవ్ర వ్యాఖ్యలు
- నిజ్జర్ హత్య కేసు దర్యాప్తులో భారత్ నుంచి తాము మరింత సహకారం కోరుతున్నం
- భారత్ ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించాలి
- కేసు దర్యాప్తుకు ఆదేశం సహాకారం అవసరం

# ఈవీఎంలలో భవితవ్యం

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

- తెలంగాణలో ఓటింగ్ శాతం 64. 94
- అత్యధికంగా జనగాం, మెదక్ జిల్లాల్లో 80:28 శాతం
- అత్యల్పంగా హైదరాబాద్ 39.97శాతం పోలింగ్ నమోదు
- ఓటేయడానికి ముఖం చాటేసిన భాగ్యనగర వాసులు
- గ్రేటర్ హైదరాబాద్ లో 40 శాతం కూడా నమోదు కాని పోలింగ్
- పోలింగ్ డే ను సెలవు రోజుగానే చూస్తున్న చదువుకున్న ఓటర్లు
- గతంలానే ఓటేసేందుకు ముఖం చాటేసిన హైదరాబాదీలు



హైదరాబాద్

తెలంగాణలో 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఓటర్లు తమ నిర్ణయాన్ని ఈవీఎంలలో నిక్షిప్తం చేస్తున్నారు. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఇప్పటికే మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరాం ఎన్నికలు ముగిశాయి. తెలంగాణ ఎన్నికలు జరుగుతున్నాయి. డిసెంబర్ 3న ఐదు రాష్ట్రాల ఫలితాలు వెలువడనున్నాయి. ఈ ఫలితాలే వచ్చే ఏడాది జరిగే లోక్‌సభ ఎన్నికలపై ప్రభావం చూపుతాయి. తెలంగాణలో ఓటింగ్ ముగిసిన తర్వాత సాయంత్రంలోగా వెలువడే ఎగ్జిట్ పోల్ అంచనాలపైనే అందరి దృష్టి ఉంటుంది.అధికార భారత రాష్ట్ర సమితిని గద్దె దించేందుకు విపక్ష కాంగ్రెస్, బీజేపీ తీవ్రంగా



### డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని

## ఏర్పాటు చేస్తాం

- టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి
- ఈ రోజు నుంచి కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకోవచ్చన్న తెలంగాణ కాంగ్రెస్ చీఫ్
- కామారెడ్డిలో కేసీఆర్ ఓడిపోబోతున్నారని చెప్పిన రేవంత్
- అధికారం శాశ్వతమని కేసీఆర్ నమ్మారు
- ఓడిపోతామని తెలిసినప్పుడు కేసీఆర్ నియోజకవర్గం మారతారు
- బీఆర్ఎస్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోందని వ్యాఖ్య

హైదరాబాద్

తెలంగాణలో పోలింగ్ ముగిశాక వెలువడిన ఎగ్జిట్ పోల్స్‌పై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పారదర్శక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని, కాంగ్రెస్ పార్టీ నేతలు ఈ రోజు నుంచి సంబరాలు చేసుకోవచ్చు. అధికారం శాశ్వతమని కేసీఆర్ నమ్మారని, బీఆర్ఎస్ నేతలది

## మళ్లీ అధికారం బీఆర్ఎస్ పార్టీదే

- ఎగ్జిట్ పోల్స్ చూసి కంగారు పడొద్దు.. విజయం మనదే..
- ఈరకమైన ఎగ్జిట్ పోల్స్‌ను గతంలోనూ చూశాం
- ఎగ్జిట్ పోల్స్ తప్పు అని నిరూపించడం మాకు కొత్తేమీ కాదు
- డిసెంబర్ 3న 70కి పైగా స్థానాలతో విజయం సాధిస్తాం
- ఎవ్వరూ కన్ఫ్యూజన్ కావద్దు
- వందకు 100 శాతం అధికారంలోకి వస్తాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కేటీఆర్



హైదరాబాద్

' ఈరకమైన ఎగ్జిట్ పోల్స్‌ను గతంలోనూ చూశాం. ఎగ్జిట్ పోల్స్ తప్పు అని నిరూపించడం మాకు కొత్తేమీ కాదు. డిసెంబర్ 3న 70కి పైగా స్థానాలతో విజయం సాధిస్తాం. ఎగ్జిట్ పోల్స్‌ను చూసి కంగారు పడాల్సిన అవసరం లేదు. కొన్ని మీడియా సంస్థలు సర్వేలు చేయకుండా.. ఏదో 200 మందిని .

## థాయ్‌లాండ్‌లోనూ అయోధ్య..

ఇక్కడి రాజే రాముని అవతారం!

## ఎన్నికల్లో బీజేపీ తన శక్తిమేరకు సమర్థవంతంగా పని చేసింది

- బీఆర్ఎస్ అనేక ప్రాంతాల్లో ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిందని విమర్శలు
- ఒత్తిడిలోనూ పార్టీ కార్యకర్తలు గెలుపు కోసం ఎంతో కష్టపడ్డారన్న కిషన్ రెడ్డి
- కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించాయని ఆరోపణలు
- నాగార్జున సాగర్ వద్ద ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు డ్రామాలు ఆడాయని ఆగ్రహం

హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చాలా సమర్థవంతంగా పని చేసిందని, శక్తిమేరకు పని చేశామని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఈ అసెంబ్లీ ఎన్నికల్లో అనేక ప్రాంతాల్లో ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని ఆరోపించారు. ఇంత ఒత్తిడి ఉన్నప్పటికీ పార్టీ కార్యకర్తలు బీజేపీ గెలుపు కోసం ఎంతో కష్టపడ్డారని గుర్తు చేశారు. పార్టీ కోసం మొక్కవోని ధైర్యంతో పని చేసిన కార్యకర్తలందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ ఆగడాలను బీజేపీ శ్రేణులు సమర్థవంతంగా ఎదుర్కొన్నారని తెలిపారు. బీఆర్ఎస్ గత వారం రోజులుగా అనేక ప్రాంతాల్లో భౌతిక దాడులకు పాల్పడిందని ఆరోపించారు. బీఆర్ఎస్ ఎన్నికలకు ముందు సెంటిమెంట్‌ను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేసిందన్నారు. ఎప్పుడు లేని విధంగా దీక్షా దివస్ అంటూ డ్రామాలు ఆడారన్నారు. దీక్షా దివస్ పేరుతో నిబంధనలు ఉల్లంఘించారన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించాయన్నారు. ఈ రెండు పార్టీలు కలిసి బీజేపీ శ్రేణులపై



వార్త మిర్రర్

శుక్రవారం, డిసెంబరు 1, 2023

## ఆత్మకూరు(ఎం)లో మొదటి ఓటు ఉపయోగించుకున్న మాజీ జెడ్పీటిసి సభ్యులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 30 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మాజీ జడ్పీటీసీ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు భట్రాజుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు మొదటి ఓటును ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని పోలింగ్ బుత్ లో ఓటు వేసిన మొదటి ఓటరుగా ఓటును ఉపయోగించుకున్నారు.



## స్వగ్రామంలో ఓటు హక్కును ఉపయోగించుకున్న మాజీ ఎమ్మెల్యే బూడిద దంపతులు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 30 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పారుపల్లి గ్రామ పంచాయతీలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గురువారం రోజు ఆలేరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు బూడిద బిక్షమయ్య గౌడ్ తన ఆర్ధనారీశ్వరీ బూడిద సువర్ణతో కలిసి స్వగ్రామమైన పారుపల్లి గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.



## మొటకొండూర్ మండల కేంద్రంలో 211పోలింగ్ బూత్ లో మొరాయించిన ఈవీఎం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 30 : యాదాద్రి భువనగిరి జిల్లా మొటకొండూరు మండల కేంద్రంలో 211 పోలింగ్ బూత్ లో ఓటర్లు ఓటు వినియోగించుకోవడానికి వచ్చిన ఓటర్లకు ఈవీఎం మొరాయించడంతో గంటకు పైగా నిరీక్షించిన ఓటర్లు......



## ఓటు హక్కును వినియోగించుకున్న తల్లి కుమారుడు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు30 : యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎల్మినేటీ సందీప్ రెడ్డి భువనగిరి మండలం వడపర్తి స్వగ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. జడ్పీచైర్మన్ తల్లి మాజీమంత్రి కీర్తిశేషులు ఎల్మినేటీ మాధవరెడ్డి భార్య మాజీమంత్రి ఎల్మినేటీ ఉమా మాధవ రెడ్డి తన తల్లి ఊరైన వలిగొండ మండలం వర్కట్ పల్లి గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.



## కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్న బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 30 : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామంలో కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియగించుకున్న ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య.ఆలేరు నియోజకవర్గంలో 3తేదీన కాంగ్రెస్ జెండా ఎగురుతుందని బీర్ల ఐలయ్య తెలిపారు.కాంగ్రెస్ పార్టీ చేయ్యి గుర్తుకు ఓటు వేస్తున్న ప్రజలందరికి ప్రత్యక ధన్యవాదాలు తెలిపారు.



## ఓటు హక్కును వినియోగించుకున్న బీజేపీ అభ్యర్థి మేకల సారంగపాణి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 30... బిజెపి సికింద్రాబాద్ అభ్యర్థి మేకల సారంగపాణి దంపతులు బౌద్ధ నగర్ డివిజన్ లో ఓటు హక్కు వినియోగించుకున్నారు.ఓటు హక్కును వినియోగించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.



## గొంగిడి మహేందర్ రెడ్డి కారుపై దాడిని ఖండిస్తున్నాంలి

### "మాజీ జడ్పీటీసీ పి పూర్ణచందర్ రాజు, మాజీ ఎంపీపీ పి హేమలత రాజు"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 30 : గురువారం రోజు ఆలేరు అభ్యర్థి గొంగిడి సునిత మహేందర్ రెడ్డికి ఎన్నికల ఏజంట్ గా వ్యవహరిస్తూ అందులో భాగంగా కొలనుపాకలో ఎన్నికల బూత్ లో నిభందనల ప్రకారం వివరాలు తెలుసుకుంటున్న ఏజెంట్ గొంగిడి మహేందర్ రెడ్డి కారుపై దాడి చేసిన కాంగ్రెసు కార్యకర్తల చర్యను ఖండిస్తున్నాము.ఇటువంటి పిరికి మాలిన చర్యలు కాంగ్రెసు సంస్కృతికి నిదర్శనం అని ఆత్మకూరు(ఎం)మాజీ జడ్పీటీసీప్రతికంఠం పూర్ణచందర్ రాజు, ఆత్మకూరు(ఎం) మండల మాజీ ఎంపీపీ ప్రతికంఠం హేమలత రాజు పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

## చిన్న పత్రికలకు అన్యాయం చేసిన అభ్యర్థులు

### "చిన్న పత్రికల్లో వ్రాసిన వార్తలు పెద్ద పత్రికలు వ్రాసినవా!"

### "చిన్న పత్రికలపై ఉన్న చులకన భావాన్ని విడనాడండి"

### "పత్రికల్లో చిన్న పెద్ద లేదు అన్ని సమానమే అనే భావనతో ఉండండి"

### "పెద్ద పత్రికలకు పెద్ద పేపర్లు, చిన్న పత్రికలకు చిన్న పేపర్లు ఉండవు"

### "అన్ని పత్రిక సైజుల్లో ఒకే విధంగా ఉంటాయి "

### "తప్పుడు ప్రచారాలు మానండి తోటి విలేకరులారా!"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 30 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం చిన్న పత్రికలను,చిన్న పత్రిక విలేకరులను గుర్తించకపోవడం పెద్ద పేపర్లకు చెల్లింపు వార్తలు ఇచ్చారు. పెద్ద పేపర్ విలేకరులను గుర్తించారు. చిన్న పత్రికలకు అభ్యర్థులు అన్యాయం చేశారు.పత్రికల్లో చిన్న పెద్ద, జర్నలిస్ట్ లలో సీనియర్ జూనియర్ ఇవి అవుట్ డేటెడ్ పదాలు.. ప్రస్తుతం డిజిటల్ యుగం నడుస్తోంది. అంటే ఈ పేపర్ యుగం..డిజిటల్ మీడియా అగ్ర గామిగా ఉంది. డిజిటల్ దెబ్బకి పెద్ద పత్రకలైన ఈనాడు అన్న ధాత ప్రింట్ట్ ఆపుతున్నట్లు స్వయంగా రామోజీరావు ప్రకటన చేసారు.ప్రింట్ అనేది 40 శాతంకు పడి పోయింది.. కరోనా తరువాత మీడియా సంస్థల ప్రింట్ ఏడీషన్ ల విద్యుత్ వినియోగం మునుపటి కంటే 50 శాతం తగ్గింది అని, ఏపీ, తెలంగాణకు చెందిన విద్యుత్ శాఖలు ప్రకటించాయి.మీడియా రంగములో ముఖ్యంగా ప్రింట్ లో 30 శాతం ఉద్యోగులు తగ్గిపోయారు అని కార్మికశాఖ లెక్కలు చెపుతున్నయి.. మీరు చెపుతున్న పెద్ద మీడియా పరిస్థితి..మనము చేతగాని వారం అయితే ఎవరయినా అడుకొంటారు. ఆహో, ఓహో అనే వార్తలు తప్పా.. వారి తప్పిదాలు.. ముఖ్యముగా వ్యవసాయశాఖ అనుబంద... ఉద్యాన వనశాఖ మంత్రి జిల్లాలో అవినీతి అక్రమాలు గురించి వార్త రాశారా... విత్తనాలు అమ్మినవారు జి ఎస్ టి బిల్లు రైతులకి ఇచ్చారా..?అనుమతి లేకుండా నర్సరీ లు పెట్టి. నకిలి విత్తనాల నారు అమ్మి రైతులను మోసం చేసిన వార్త లేదు.. ఏందుకు మిమ్నల్నీ పట్టించు కొంటారు.మంత్రి గారి భార్య ప్రచారంలో పాల్గొన్నది అహొహో,ఓహొహో.. ఇవి మన వార్తలు..మంత్రి భార్యను 30 తేదీ తరువాత కూడా ఎన్నికల్లో లాగ తిరగగలరా.. ఆలోచించండి..మీరు చెపుతున్న పెద్ద పత్రికలు లక్షలు తీసుకొని కూడా మీ లాగ రాయలేదు.మన పని విధానంలో ముందు మార్పు రావాలి. మన జర్నలిజం సత్తా చూపాలి.చిన్న పత్రికల యాజమానులు, విలేకరులు ఆవేదన వ్యక్తంచేశారు.కష్టపడిన వారికి ఇదేనా అభ్యర్థులు గుర్తించేది.చిన్న పత్రికలపైన చులకన భావాన్ని విడనాడండి మిత్రులారా!



## తార్నాక లో ఓటు హక్కును వినియోగించుకున్న. డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 30.. నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ చైర్మన్ మనోరమ్మ తార్నాక డివిజన్ లోని సెయింట్ ఆన్స్ స్కూల్ లో ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ఓటు హక్కు అధికారాన్ని భారత రాజ్యాంగం ఇచ్చిన ఈ హక్కును ఓటు ద్వారా సరైన నాయకున్ని ప్రజలు ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ ఓటు వేయడానికి తమ తమ సంబంధిత ఓటింగ్ కేంద్రాలకు చేరుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.



## ఓటు హక్కును వినియోగించుకున్న బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నడిగూడెం, నవంబర్,30(వార్త మిర్రర్ )స్థానిక మండలం కరివిరాల గ్రామంలోని పాఠశాలలోని పోలింగ్ సెంటర్ నందు బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నాను. ఈ సందర్భంగా బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ.... ప్రజాస్వామ్య బద్ధంగా ప్రభుత్వ ఏర్పాటులో కుల, మత, వర్గాల అతీతంగా ప్రతి ఒక్కరికి అందే రాజ్యాంగపరమైన హక్కు ఓటు అని అన్నారు. కావున 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.



## ఓటు వేసిన టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వల్లారపు శ్రీనివాస్ కుమార్

సికింద్రాబాద్ వార్త మిర్రర్ నవంబర్ 30... తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ కుమార్ బౌద్ధనగర్‌లోని నేతాజీ హైస్కూల్‌లో తన శ్రీమతితో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.



## గడ్డిఅన్నారం లో ఓటు హక్కు వినియోగించుకున్న ఐ ఎఫ్ ఎస్ అధికారిణి బద్దుల సింధు యాదవ్

## సిద్దిపేట జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు



వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 30ఇన్సిడెంట్ ఫ్రీ ఎన్నికలు నిర్వహించిన పోలీస్ అధికారులను సిబ్బందిని అభినందించిన పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరగడానికి బందోబస్తు నిర్వహించిన పోలీస్ అధికారులను సిబ్బందిని అభినందించారు.ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు, సహకరించిన ప్రజలకు ప్రజా ప్రతినిధులకు, కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి పోలింగ్ స్టేషన్ నుండి ఈవీఎం, వివి ప్యాట్, లను సిద్దిపేట ఇందూర్ ఇంజనీరింగ్ కాలేజ్ స్ట్రాంగ్ రూమ్ కు తరలించి స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తేదీ 03-12-2023 న ఎన్నికల కౌంటింగ్ కు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనర్ శ్వేత తెలిపారు.




## తుకారం గేట్ లో ఓటు హక్కును వినియోగించుకున్న కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 30.. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సికింద్రాబాద్ అభ్యర్థిగా బరిలో దిగిన ఆదం సంతోష్ కుమార్ తుకారాం గేటు లోని సన్నిహిత స్కూల్లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.



## స్వగ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్న కల్లూరి రాంచంద్రా రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 30 : యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్న బీఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి . భారత రాష్ట్ర సమితి కారు గుర్తుకు ఓటు వేస్తున్న ప్రజలందరికీ ఆలేరు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన కల్లూరి రామచంద్రారెడ్డి.



## కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్న ఆలేరు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 30 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి (తేదీ: 30 - 11 - 2023) గురువారం రోజున తమ స్వగ్రామమైన యాదగిరిగుట్ట మండలం వంగపల్లిలో కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీత

## మహేందర్ రెడ్డి కారుపై దాడిని ఖండించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గడ్డమీది రమేష్ గౌడ్



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 30 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కారుపై దాడిని ఖండిస్తున్నాం అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గడ్డమీది రమేష్ గౌడ్ అన్నారు.గురువారం రోజు ఆలేరు అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఎన్నికల ఏజెంట్గా వ్యవహరిస్తూ పోలింగ్ సర్వే చూడడానికి వెళ్లినటువంటి సందర్భంగా కొలనుపాకలో కాంగ్రెస్ కార్యకర్తలు కారు అద్దాలు కారును ధ్వంసం చేయడం ఎంతో నీచమైన చర్య ఇటువంటి చర్యలు ఇంకొకసారి జరగకుండా వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఇట్టి దాడిని పూర్తిగా ఖండించుచున్నామని మరలా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు టి రేపాక మాజీ సర్పంచ్ గడ్డమీద రమేష్ గౌడ్ అన్నారు.



## భరత్ నగర్ లో ఓటు వేసిన కాంగ్రెస్ అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి

కాప్రా,వార్త మిర్రర్,నవంబర్30:ఉప్పల్ భరత్ నగర్ ఆంధ్రయువతి మండలి కమ్యూనిటీ హాల్ లో తన సతీమణి,ఉప్పల్ కార్పోరేటర్ రజిత తో కలిసి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందముల పరమేశ్వర్ రెడ్డి ఓటు వేశారు.ఓటర్లకు సరైన మౌళిక సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలం అయ్యారనీ,మహిళలకు,వృద్ధులకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చెయ్యాలని పరమేశ్వర్ రెడ్డి అధికారులకు విజ్ఞప్తి చేశారు. అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.



## బోడుప్పల్లో ఓటు వేసిన మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేష్ యాదవ్

కాప్రా,వార్త మిర్రర్,నవంబర్30:మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ బోడుప్పల్ లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.సతీ సమేతంగా పోలింగ్ బూత్ కు విచ్చేసి వరుస క్రమంలో తన ఓటువేశారు.నియోజకవర్గంలోని ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.ప్రజాసేవ లక్ష్యంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధికి పాటుపడే వ్యక్తిని ఎన్నుకోవాలన్నారు.సాయంత్రం ఐదు గంటల వరకు ఓటర్లు స్వచ్ఛందంగా పోలింగ్ బూత్ లకు విచ్చేసి ఓటు వేయాలని కోరారు.

## లక్షన్ కమిషన్ కి తెలంగాణ ఉద్యమ వందనాలు

ఆత్మకూరు(ఎం) వార్త మిర్రర్ నవంబరు 30 : యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం పొడిచేడు గ్రామానికి చెందిన శంకరమ్మ వెంకటాచారి దంపతుల ప్రథమ పుత్రుడైన శ్రీకాంతాచారి తెలంగాణ మలిదశ ఉద్యమంలో భాగ్యనగర్ లాల్ బహదూర్ నగర్ చౌవరస్తాలో పెట్రోలు పోసుకున్న రోజు నవంబరు 30 వ తేదీ. గాయాలతో పోరాడి మరణించినది డిసెంబర్ నెల 03వ తేదీ. డిసెంబర్ 03వ తేదీన ఎన్నికల పలితాలు ప్రకటిస్తామని ఎన్నికల కమిషన్ వెలువరించింది. అందుకు గాను తెలంగాణ ఉద్యమ అమరులకు జోహార్లు అర్పిస్తూ... ఎన్నికల సంఘానికి ధన్యవాదాలు తెలిపిన యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలు.



## ఆదిత్య నగర్ లో ఓటు వేసిన ఉప్పల్ బిఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డి

కాప్రా,వార్త మిర్రర్,నవంబర్30:ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కాప్రా సర్కిల్ ఏఎస్ రావు నగర్ డివిజన్ ఆదిత్య నగర్ లోని విజయ హై స్కూల్లో ఉదయం 9 గంటలకు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.కుటుంబ సమేతంగా విచ్చేసి క్యూ లైన్ లో నిలబడి ఓటును వేశారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఓటు హక్కును వినియోగించుకోవాలని,యోగ్యుడైన అభ్యర్థిని అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేసే గెలిపించుకోవాలని అన్నారు.



## బోయిన్పల్లి లో ఓటు వేసిన మంత్రి మల్లారెడ్డి

కాప్రా,వార్త మిర్రర్,నవంబర్30:రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి,మేడ్చల్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి ఈరోజు ఉదయం బోయిన్పల్లి లోని సెయింట్ పీటర్స్ స్కూల్లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్నాయని ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.అభివృద్ధిని చూసి అందుబాటులో ఉండే వారిని ఎన్నుకోవాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## సామాన్యుడికి రాజ్యాంగం కల్పించిన గొప్ప ఆయుధం ఓటు హక్కు మెడికవర్ హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హరి



మాదాపూర్ వార్తా మిర్రర్: రాజ్యాంగం కల్పించిన గొప్ప ఆయుధం ఓటు హక్కు అని, దానిని తప్పనిసరిగా ప్రతి పౌరుడు వినియోగించుకుని తీరాలని మెడికవర్ హాస్పిటల్స్ ఎగ్జిక్యూటిట్ డైరెక్టర్ డాక్టర్ పీ హరిక్రిష్ణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గురువారం జరిగిన ఎన్నికల్లో ఆయన తన ఓటు హక్కును మాదాపూర్ లో నీ కాకతీయ హిల్స్ వార్డ్ ఆఫీస్ బూత్లో వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన గొప్ప ఆయుధం ఓటు హక్కు అని, దానిని తప్పనిసరిగా వినియోగించుకు తీరాలన్నారు. ప్రభుత్వాలతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజలు సైతం తమ విలువైన ఓటు హక్కును సరైన వ్యక్తికి వేసి తమ భవిష్యత్తును రాసుకోవాలన్నారు.



## ఓటు హక్కును వినియోగించుకున్న జీడి అమర్నాథ్ గౌడ్ దంపతులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 30.. సికింద్రాబాద్ నియోజకవర్గం లాలాపేట్ బూత్ నెంబర్ 89 లో టీపీసీసీ సెక్రెటరీ జీడీ అనిత అమర్నాథ్ గౌడ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా అమర్నాథ్ గౌడ్ మాట్లాడుతూ యువత విద్యావంతులు ఓటు వేయడాన్ని తమ బాధ్యతగా భావించి కచ్చితంగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల తమ విలువైన ఓటుతోనే మంచి నాయకుడు వస్తారని పేర్కొన్నారు.

## జగిత్యాల జిల్లాలో 74.87 శాతం పోలింగ్



వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి: నవంబర్ 30:జగిత్యాల జిల్లాలోని జగిత్యాల ధర్మపురి కోరుట్ల నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది 5 గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి జిల్లాలో 74.87 శాతం పోలింగ్ జరిగినట్లు అధికారులు ప్రకటించినప్పటికీ 5 దాటినా కూడా కొన్ని చోట్ల ఓటర్లు పోలింగ్ కేంద్రరాల్లో క్యూలో ఉండగా కొంతమేర పోలింగ్ శాతం పెరిగే అవకాశాలున్నాయి.జగిత్యాల నియోజకవర్గంలో 73.54 శాతం కోరుట్లలో 73.68 , ధర్మపురి లో 77.5శాతం మంది ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకున్నారు పోలింగ్ శాతం పెరిగిన దరిమిలా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచే అవకాశాలుంటాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు జగిత్యాల లో కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి బి ఆర్ ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బీజేపీ అభ్యర్థిగా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ భోగ శ్రావణిల మధ్యనే పోటీ ఉన్నది. అయితే ప్రభుత్వ వ్యతిరేకత బీజేపీ మహిళా బిసి అభ్యర్థి కావడంబిఆర్ఎస్ వెనుకంజలో పడ్డట్టు పోలింగ్ ను బట్టి తెలుస్తుండగా జగిత్యాలలో కాంగ్రెసు అభ్యర్థికి ఫలితం అనుకూలంగా ఉండే అవకాశాలున్నాయి ధర్మపురిలో బి ఆర్ ఎస్ అభ్యర్థి సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, కాంగ్రెస్ అభ్యర్థిగా డీసీసీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పోటీలో ఉండగా గత 4సార్లు ఓటమి చెందగా సానుభూతితో లక్ష్మణ్ కుమార్ కు ఓటర్లు మొగ్గు చూపారని ఓటర్ల నాడీని బట్టి తెలుస్తోంది కోరుట్లలో బి ఆర్ ఎస్ అభ్యర్థిగా డాక్టర్ సంజయ్ కాంగ్రెస్ అభ్యర్థిగా జువ్వాడి నర్సింగరావు, బీజేపీ అభ్యర్థిగా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ బరిలో నిలువుగా ముగ్గురి మధ్య తీవ్ర పోటీ ఉన్నట్లు ఎవరు గెలిచిన తక్కువ మెజారిటీతో గెలిచే అవకాశాలున్నాయని , బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థుల్లో ఒకరు గెలుస్తారని బీజేపీ అభ్యర్థి వైపు మొగ్గు ఉంటుందనిఅక్కడి ఓటర్లు చెబుతున్నారుజిల్లాల్లో ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి చర్యలు చెప్పట్టరు



## ఓటు హక్కు వినియోగించుకున్న సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 30 తెలంగాణ డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ నియోజకవర్గ బీ ఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ళ పద్మారావు గౌడ్ గురువారం సికింద్రాబాద్ లోని మోండా మార్కెట్ ఇస్లామియా స్కూల్ లో తన ఓటు హక్కు ను వినియోగించుకున్నారు. తన కుటుంబాసభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కు ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ప్రజలు తమ ఓటు హక్కును వివేకంతో వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.



## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అభ్యర్థి పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 30.. సికింద్రాబాద్ బీ ఆర్ఎస్ అభ్యర్థి, డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ గురువారం సికింద్రాబాద్ పరిధిలో వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని ఎప్పటికప్పుడు ఆరా తీశారు. అడ్డగుట్ట, తార్నాక, మెట్టుగూడ, సీతాఫలమండీ, బౌద్ధనగర్ మున్సిపల్ డివిజన్ల పరిధుల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు పర్యటిస్తూ కార్యకర్తలతో ముచ్చటిస్తూ పోలింగ్ సాగుతున్న తీరుతెన్నులను పరిశీలించారు. పోలింగ్ సరళి పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ నియోజకవర్గ ఓటర్లు తమనే అనుకూలించారని, మంచి ఆధిక్యతతో విజయం సాధించడం ఖాయమని ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.



## తన కర్తవ్యాన్ని మర్చిపోలేని వృద్ధురాలు

మాదాపూర్ వార్తా మిర్రర్: ఓటు వేసినా ఒకటే వేయకున్న ఒకటే అనుకున్నా ఈ రోజుల్లో 75 యిసులో కూడా వచ్చి అక్కడ వీల్ చైర్ ,వాకర్ సహాయంతో తన ఓటు హక్కును వేసి నేటి తరానికి ఆదర్శంగా నిలిచింది మాదాపూర్ డివిజన్ పరిధిలోని కాకతీయ హిల్స్ కు చెందిన దేవి వయసు 75సంవత్సరాలు వార్డ్ ఆఫీసు 452 బూత్ లో ఓటు సద్వినియోగం చేసుకుంది నేటి తరానికి ఎంతో ఆదర్శంగా నిలిచింది.



## అబ్దుల్లాపూర్ మెట్, వార్త మిర్రర్:

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గురువారం నిర్వహించిన ఎన్నికలలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంజాపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకోవడం జరిగింది.



## బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు

### తెలంగాణ ఉద్యమకారుడు

### బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంజయ్ దాస్ గౌడ్

చిట్యాల వార్తా మిర్రర్:ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ ఈరోజు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసిన ఓటర్లందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ ప్రకటించారు. చిట్యాల లో విలేకరులతో మాట్లాడుతూ ప్రజలందరూ ముఖ్యమంత్రి కేసీఆర్ పై పూర్తి విశ్వాసాన్ని చూపారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల పథకాలను ప్రజలు విశ్వసించలేదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ తోనే సుస్థిర పరిపాలన అందుతుందని ప్రజలు విశ్వాసాన్ని చూపారని ఆయన అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మంత్రి జగదీశ్ రెడ్డి నాయకత్వంలో మెజార్టీ స్థానాలు బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నకిరేకల్ నియోజకవర్గంలో చిరుమర్తి లింగయ్య మూడోసారి విజయాన్ని సాధిస్తారని అన్నారు. సూదూర ప్రాంతాల నుండి ప్రాంతాల నుండిా ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.



## సంస్థాన్ లో ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ దంపతులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిమాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ దంపతులు స్వగ్రామం సంస్థాన్ నారాయణపురంలో హైస్కూల్ ప్రాంగణంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమకు సంబంధించిన ఓటింగ్ కేంద్రాలకు చేరుకొని ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు ఓటు హక్కును ఓటు ద్వారా సరైన నాయకున్ని ప్రజలు ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ చిలువేరు సైదులు పాశం రాము రిపోర్టర్ కృష్ణ కుమార్ యాదవ్ వెలుతురు రిపోర్టర్ సికీలమెట్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు



## వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 30

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని తన సొంత గ్రామం ఎలిమినేడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తన ఓటు హక్కును గురువారం వినియోగించుకున్న బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి.



## చేవెళ్లలో కాంగ్రెస్ జెండా ఎగరడం పక్కా: ఎమ్మెల్యే అభ్యర్థి భీమ్ భరత్

శంకర్‌పల్లి: నవంబర్ 30: (వార్త మిర్రర్ న్యూస్): చేవెళ్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఎమ్మెల్యే అభ్యర్థి భీమ్ భరత్ అన్నారు. గురువారం శంకర్పల్లి పట్టణ కేంద్రంలోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం భీమ్ భరత్ స్థానిక నాయకులతో కలిసి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఐదు మండలాలలో కాంగ్రెస్ పార్టీకే ఎక్కువ ఓట్లు పడ్డాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎగ్జిట్ పోల్స్ అన్ని కాంగ్రెస్ పార్టీకే అనుకూలంగా ఉన్నాయన్నారు. రేవంత్ రెడ్డి సీఎం కావడం పక్కా అని జోస్యం చెప్పారు. మండల, మున్సిపల్ నాయకులు ఉన్నారు.



## చేవెళ్లలో బిఆర్ఎస్ గెలుపు ఖాయం: ఎమ్మెల్యే కాలే యాదయ్య

శంకర్‌పల్లి: నవంబర్ 30: (వార్త మిర్రర్ న్యూస్) బిఆర్ఎస్ అభ్యర్థి, ప్రస్తుత చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య శంకర్పల్లి పట్టణ కేంద్రంలోని పోలింగ్ కేంద్రానికి గురువారం సాయంత్రం వచ్చారు. అనంతరం స్థానిక నేతలతో ఎమ్మెల్యే యాదయ్య కొద్దిసేపు ముచ్చటించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చేవెళ్లలో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, కౌన్సిలర్లు, మండల, మున్సిపల్ నాయకులు పాల్గొన్నారు.



## ఓటు హక్కు వినియోగించుకున్న గణేష్ నగర్ యువకులు

శంకర్‌పల్లి: నవంబర్ 30: (వార్త మిర్రర్ న్యూస్): శంకర్పల్లి మునిసిపల్ పరిధిలోని గణేష్ నగర్ కాలనీకి చెందిన యువకులు తమ ఓటు హక్కును గురువారం వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ.. ఓటు అనేది ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, ఓటు మనిషికి వజ్రాయుధం లాంటిదని పేర్కొన్నారు.



## మొదటి సారి ఓటు హక్కు వినియోగించుకున్న యువత తో రాయికల్ తహసిల్దార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 30రాయికల్ మండలం మూటపల్లిలో మొదటి సారి ఓటు హక్కు వినియోగించుకుంటున్న యువతతో తహసిల్దార్ ఖయ్యూం,ఎం శ్రీనివాస్ ఎం హెల్త్ సూపర్వైజర్ టి శ్రీధర్, గ్రామ సెక్రెటరీ మరియు హెల్త్ స్టాఫ్ పాల్గొన్నారు.




## రాయికల్ మండల వ్యాప్తంగా ప్రశాంతంగా జరిగిన పోలింగ్ మండల వ్యాప్తంగా76.49 శాతం పోలింగ్ నమోదు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 30 అసెంబ్లీ ఎన్నికలు 2023లో భాగంగా రాయికల్ మండల వ్యాప్తంగా ఉదయం 7 గంటల నుంచి ఓటర్లు బారులు తీశారు. ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి ఓటింగ్లో పాల్గొన్నారు.అల్లీపూర్ లో మొత్తం ఓటర్లు 4156 గాను3174 ఓట్లు పోలయ్యాయి.కొత్తపేట లో మొత్తం ఓటర్లులు1547,మొత్తం 1204 పోల్ అయినవి. దావన్ పెల్లి లో 418 ఓటర్లకు గాను 368 ఓట్లు పోల్ అయినవి. కిష్టంపేట్ లో 1483 ఓటర్ల కు గాను 1153 ఓట్లు పోలయ్యాయి. భూపతిపూర్ లో 2278 ఓటర్లకు గాను1776 ఓట్లు పోలయ్యాయి.రాయికల్ పట్టణంలో 73.07 శాతం ఓట్లు పోలయ్యాయి.రాయికల్ రూరల్ లో 79.91 శాతం పోలయ్యాయి. మండల వ్యాప్తంగా మొత్తం 76.49 శాతం ఓట్లు పోలయ్యాయి. యువత మహిళలు వృద్ధులు సైతం స్వచ్ఛందంగా ఎన్నికల్లో పాల్గొన్నారు. సాయంత్రం ఐదు లోపల పోలింగ్ కేంద్రంలో ఉన్న చాలామంది ఓటును వినియోగించుకున్నారు.మొదటిసారి ఓటు హక్కు పొందిన యువతి యువకులు పోలింగ్ కేంద్రంలో పాల్గొని ఓటును వినియోగించుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు.దుబాయ్ నుంచి కువైట్ నుంచి వచ్చిన చాలామంది యువకులు కూడా స్వచ్ఛందంగా ఓటింగ్ లో పాల్గొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. అల్లిపూర్ గ్రామంలో మినహా మిగతా గ్రామాలలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు కొనసాగాయి.



## అబ్దుల్లాపూర్ మెట్, వార్త మిర్రర్:

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గురువారం నిర్వహించిన ఎన్నికలలో తుర్కయంజల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకొని సరియైన నాయకుడిని ఎన్నుకోవాలని అన్నారు.

## తన కర్తవ్యాన్ని మర్చిపోలేని వృద్ధురాలు.! కైరునిస బేగం (88 )సంవత్సరాల్లో ఓటు హక్కు వినియోగించుకున్నారు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిసంస్థాన్ నారాయణపురం లో ఓటు హక్కు వినియోగించుకోవాలనే లక్ష్యంతో హైదరాబాద్ నుండి స్వగ్రామానికి విచ్చేసి పోలింగ్ కేంద్రం వరకు వచ్చి వీల్ చైర్ సహాయంతో ఓటు హక్కు వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు (88) సంవత్సరాల కైరునిస బేగం ఓటు హక్కు వినియోగించుకోవాలని తపనతో ఇంత దూరం వచ్చానని తెలిపారు ప్రతి ఒక్కరూ ఓటు హక్కును విని యోగిం చుకోవాలని తెలిపారు కైరునిస బేగం



## ఓటు హక్కుని వినియోగించుకున్న బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్

కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 30కర్తాల్ మండలం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ వారి సొంత గ్రామం చెన్నంపల్లి లో ఓటు హక్కును వినియోగించుకున్నారు.



## చేవెళ్లలో కమలం పువ్వుదే గెలుపు: మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం

శంకర్‌పల్లి: నవంబర్ 30: (వార్త మిర్రర్ న్యూస్): చేవెళ్ల నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ విజయఢంకా మోగిస్తుందని పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఎస్ రత్నం అన్నారు. గురువారం శంకర్పల్లి మున్సిపల్ కేంద్రంలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో యువకులు, నిరుద్యోగులు బిజెపికి ఓటు వేశారని ధీమా వ్యక్తం చేశారు. మండల, మున్సిపల్ నాయకులు ఉన్నారు.



## ఓటు హక్కును వినియోగించుకున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి

తలకొండపల్లి వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 30కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి తన సొంత గ్రామమైన తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు



## మునుగోడు లో బిఆర్ఎస్ దే గెలుపు భారీ మెజారిటీతో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు పల్లె రవికుమార్ గౌడ్ గీత కార్పొరేషన్ చైర్మన్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిసంస్థాన్ నారాయణపురం గ్రామంలో పల్లె రవికుమార్ గౌడ్ గీత కార్పొరేషన్ చైర్మన్ సర్పంచ్ శ్రీహరితో ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు ప్రజలు కేసీఆర్ వైపే ఉన్నారని అభివృద్ధి సంక్షేమానికి ప్రజల మద్దతు ఉందని పలువురు నేతలు పల్లె రవికుమార్ గౌడ్ తో తెలిపారు పల్లె రవికుమార్ గౌడ్ మాట్లాడుతూ పలు మండలాలు తిరిగి వచ్చానని మునుగోడు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీదే గెలుపని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందుతారని తెలిపారు ఈ కార్యక్రమంలో నారాయణపూర్ సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ సింగిల్ విండో చైర్మన్ జక్కడి జంగారెడ్డి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీళ్ల లింగ స్వామి గౌడ్ పాలకుర్ల సతీష్ గౌడ్ నీళ్ల శ్రీధర్ బిఆర్ఎస్ నాయకులు పాశం కృష్ణ యాదవ్ బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్ హస్సం ఫర్ కి కాటమయ్య గుడి చైర్మన్ రాపర్తి కరుణాకర్ పాశం రాము బొమ్మ గోని రమేష్ తదితరులు పాల్గొన్నారు




## రాయికల్ మండలంలో పోలింగ్ విశేషాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 30 తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గురువారం రోజు నిర్వహించబడిన ఎన్నికల్లో భాగంగా జగిత్యాల నియోజకవర్గం రాయికల్ పట్టణంతోపాటు మండలంలో ఎన్నికలు నిర్వహించారు.వివరాల్లోకి వెళ్ళితే–రాయికల్ మండలంలోని అల్లీపూర్ గ్రామంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ వర్గీయుల మధ్య స్వల్ప ఘర్షణ.చెదర గొట్టిన బీఆర్ఎఫ్ సిబ్బంది.–రాయికల్ మండలంలోని శ్రీరాంనగర్ గ్రామంలో 11 గంటలకు ఓటర్లు లేక బోసిపోయిన పోలింగ్ స్టేషన్.–పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు తీసుకువెళ్లడం నిషేధమని ఓటర్లకు అవగాహన కల్పించకుండా పోలింగ్ కేంద్రాల వద్ద నిలిపివేస్తున్న వాలంటరీలు. పోలింగ్ కేంద్రాల వద్ద ఆవేదన వ్యక్తం చేసిన ఓటర్లు.– గురువారం జరిగిన ఎన్నికల్లో కొంతమంది తమ ఓటు లేదని విలపించారు.–తొలిసారి ఓటు హక్కు కలిగిన చాలామంది యువతీ, యువకులు స్వచ్ఛందంగా, సంతోషంగా ఓటింగ్ లో పాల్గొన్నారు.తొలిసారి ఓటు హక్కు వచ్చిన రాపర్తి కృష్ణవేణి ఓటు వేసి ఆనందాన్ని వ్యక్తం చేసింది.–రాయికల్ పట్టణ వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై అజయ్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.–పోలింగ్ కేంద్రాలకు సమీపంలో గుంపులుగా ఉన్నటువంటి ప్రజలను చెదరగొట్టారు.–రాయికల్ మండలంలోని భూపతిపూర్, ఇటిక్యాల, చింతలూరు గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్.



## ఓటు హక్కును వినియోగించుకున్న బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తల్లోజు ఆచారి

ఆమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 30కల్వకుర్తి నియోజకవర్గం బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తల్లోజు ఆచారి తన సొంత గ్రామమైన ఆమనగల్ పట్టణంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు




## మిర్యాలగూడ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఎన్నికలు ప్రశాంతవంతంగా జరిగాయి . అధిక సంఖ్యలో ఓటు వేసిన మహిళలు

మిర్యాలగూడ, నవంబర్ :–( వార్త మిర్రర్)ఋ మిర్యాలగూడ నియోజకవర్గ శాసనసభ స్థానానికి జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. నియోజకవర్గ వ్యాప్తంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఓటుహక్కును వినియోగించుకున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో మహిళలు ఎక్కువగా కనబడ్డారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని మాడుగులపల్లి, వేములపల్లి ,మిర్యాలగూడ, దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాలలోని ప్రజలు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.18 సంవత్సరాలు నిండిన యువతి ,యువకులు తమ తొలి ఓటమి వేశారు. మిర్యాలగూడ పట్టణంలో బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు తన కుటుంబ సభ్యులతో ఓటును వేశారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి తన ఓటును 15వ వార్డులోని చైతన్య పాఠశాలలో ఓటును వేశారు. సిపిఎం ఎమ్మెల్యే పార్టీ అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి తన కుటుంబ సభ్యులతో ఓటును వేశారు. ఈ నియోజకవర్గంలో మొత్తం 2లక్షల 31,391 ఓట్లు ఉండగా ఐదు గంటల వరకు 1,79,394 ఓటర్లు ఓట్లు వేసినట్టుగా రిటర్నింగ్ అధికారి తెలియజేశారు. ఐదు గంటల లోపు పోలింగ్ కేంద్రాలకు వచ్చిన వారి ఓట్లు తెలవవలసి ఉంది. ఈసారి జరిగిన ఎన్నికల పోలింగ్ కేంద్రాలలో ఎక్కువ సంఖ్యలో సిబ్బందిని ఏర్పాటు చేశారు. వికలాంగులు, వయో వృద్ధుల కోసం వీల్స్ చైర్లను ఏర్పాటు చేసి ఎన్నికల సహాయకులతో పోలింగ్ కేంద్రాలకు వచ్చేలా ఎన్నికల అధికారులు ఏర్పాట్లు చేశారు. మిర్యాలగూడ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఎన్నికలలో ప్రధానంగా పోటీ టిఆర్ఎస్ కాంగ్రెస్ ల మధ్య ప్రధానంగా పోటీ జరిగింది. మిర్యాలగూడ పట్టణ మండలాలలో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ రావచ్చని రాజకీయ విశ్లేషణకుల అభిప్రాయం, మిగతా మండలాలలో ఇరు పార్టీల మధ్య తీవ్ర పోటీ ఉన్న మహిళలు కాంగ్రెస్ పార్టీ కి మద్దతు తెలిపినట్లు తెలిసింది. ఊహాగానాలు ఎన్ని ఉన్నా డిసెంబర్ 3న అభ్యర్థుల భవితత్యం తెలుస్తుంది.



## ఓటు హక్కు వినియోగించుకున్న తొలి తరం ఉద్యమకారుడు వీల్ చేరుపై పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు హక్కు వినియోగం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 30రాయికల్ పట్టణానికి చెందిన తొలితరం తెలంగాణ ఉద్యమకారుడు, 2001 నుండి 2014 వరకు తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న డాక్టర్ మల్లారెడ్డి ఇటీవల చికిత్స ద్వారా తన కుడి కాలునుపోగొట్టుకున్నాడు. అయినా గురువారం నిర్వహించబడిన అసెంబ్లీ ఎన్నికలు 2023లో పాల్గొని యువతకు, ఓటర్లకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, ఓటు హక్కు మన సాధారణ హక్కు అని ప్రతి ఓటరు స్వచ్ఛందంగా ఓటింగ్ లో పాల్గొనాలని తెలిపారు.



## ఓటు హక్కు వినియోగించుకున్న ప్రజాప్రతినిధులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 30రాయికల్ మండలంలోనిదావనపల్లి గ్రామంలో సాధారణ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్న జెడ్పిటిసి జాదవ్ అశ్విని.రాయికల్ మండలం లోని ఆల్యా నాయక్ గ్రామంలో ఓటు హక్కు ను వినియోగించుకున్న ఎంపీపీ లావుడ్యా సంధ్యారాణి సురేందర్ నాయక్.



## ఓటు హక్కును వినియోగించుకున్న ఆలేరు నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి కందాడి మణిపాల్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిమోట కొండూరు మండలం చందేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న ఆలేరు నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి కందడి మణిపాల్ రెడ్డి ఓటింగ్ శాతాన్ని చూస్తే ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా ఆలేరు నియోజకవర్గ ప్రజలు స్వతంత్ర అభ్యర్థిగా నన్ను గెలిపిస్తున్నారని భావన కలుగుతుందని తెలిపారు మణిపాల్ రెడ్డి ఎన్నికల్లో నా గెలుపుకు ప్రజలు కృషి చేస్తే ఐదేళ్లు నా ప్రజలకు సేవ చేసుకుంటానని తెలిపారు మణిపాల్ రెడ్డి



## రాయికల్ లో మొరాయించిన ఈవీఎంలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 30 సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా రాయికల్ పట్టణంతోపాటు మండలంలో నిర్వహించబడిన ఎన్నికల్లో పలుచోట్ల ఈవీఎం మిషిన్లు మొరాయించాయి. వివరాల్లోకెళితేరాయికల్ బాలుర హైస్కూల్ పోలింగ్ బూత్ నెంబర్ 26 లో మొరాయించిన ఈవీఎం. 45 నిమిషాలు ఆలస్యం.రాయికల్ మండలంలోని చింతలూరు గ్రామంలో ఈవీఎం పని చేయక పోవడంతో పోలింగ్ బూత్ చాలా సమయం ఖాళీగా ఉంది.రాయికల్ మండలంలోని వస్తాపూర్ గ్రామంలో మొరాయించిన ఈవీఎం.రాయికల్ మండలం శ్రీరాంనగర్ గ్రామంలో 11 గంటలకు వరకు ఓటర్లు లేక బోసిపోయిన పోలింగ్ స్టేషన్



## ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకున్న పలువురు ప్రముఖులు

మిర్యాలగూడ, నవంబర్ 30:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గం ఎన్నికల సందర్భంగా గురువారం మిర్యాలగూడ ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మినా ఇంజనీరింగ్ కళాశాలలో సిపిఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి, హౌసింగ్ బోర్డు కాలనీ చైతన్యం స్కూలులో బిజేపి అభ్యర్థి సాధినేని శ్రీనివాస్ రావు, మునిసిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మాజీ చైర్మన్ తిరునగరి నాగలక్ష్మి, మండలంలోని సుబ్బారెడ్డి గూడెంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ తిప్పన్ విజయసింహారెడ్డి, కొత్తగూడెంలో ఎంపిపి నూకల సరళ హన్మంతరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ తమ పార్టీలు గెలుస్తాయని ధీమా వ్యక్తం చేశారు.



## బెజ్జంకి మండల కేంద్రంలో బిఆర్ఎస్ కాంగ్రెస్ సల్ప ఉద్రిక్తత

వార్తమిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 30మానకొండూర్ నియోజకవర్గ పరిధిలోని బెజ్జంకి మండలంలో మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి రసమయి బాలకిషన్ గులాబీ చొక్కా వేసుకొని వస్తే కాంగ్రెస్ నాయకులు గులాబీ చొక్కా విడవాలని అనగా కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ నాయకులు కొద్దిసేపు గొడవకు దిగగా వారిని పోలీసులు ఇరువర్గాలను పక్కకు పంపించారు.

## వీధి రౌడీల ప్రవర్తించిన తెలంగాణ ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు

### అడ్డువచ్చిన కాంగ్రెస్ మహిళా పై పచ్చి బూతులు

### మహిళను కొట్టేందుకు చెప్పు తీసిన ఘనుడు

### బయ్యారం పోలింగ్ బూత్ వద్ద ఘటన


### రంగంలోకి దిగిన పోలీసులు లాటి చార్జ్

### నేను ఎమ్మెల్యే అభ్యర్థిని అని కార్డ్ చూపించుకున్న రేగా కాంతారావు

### అమాయకుల మీద కక్షతో కేసులు పెట్టించే ప్రయత్నం

### ఇది ఎంతవరకు సబబు..? పినపాక

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గోడిశాల రామనాథం



భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 30(వార్త మిర్రర్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభుత్వ విప్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు గురువారం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించేందుకు నియోజవర్గంలో పర్యటించారు. అందులో భాగంగానే పినపాక మండలం బయ్యారం చేరుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద జై బిఆర్ఎస్ జై రేగా కాంతారావు అంటూ కేకలు వేస్తూ పోలింగ్ కేంద్రాల వద్దకు వెళుతున్న రేగా కాంతారావును కాంగ్రెస్ మహిళ ప్రశ్నించింది. ఎందుకు? అల్లర్లు సృష్టిస్తున్నారంటూ నిలదీసింది. జీర్ణించుకోలేని రేగా కాంతారావు మహిళపై దుర్భాషలాడుతూ కొట్టేందుకు తన కాలుకు ఉన్న షూ తీసిన ఘటన పినపాక నియోజకవర్గంలో సంచలనం సృష్టించింది.ఇలాంటి అభ్యర్థిని ఎందుకు పార్టీలు ప్రోత్సహిస్తున్నాయి.? అంటూ మహిళలు ఆందోళనకు దిగినారు. ఇలాంటి దుర్మార్గులు మన నియోజకవర్గానికి అవసరమా..? అంటూ మహిళలు తిట్టి పోస్తున్నారు..! ఆ క్రమంలోనే రంగ ప్రవేశం చేసిన బిఆర్ఎస్ కార్యకర్తలు వివాదాలకు దిగగా ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. విషయం తెలుసుకున్న పోలీసులు లాఠీచార్జి చేశారు. లాటించార్జి చూసిన ఇరువర్గాల నాయకులు పరుగులు పెట్టారు. లాటి చార్జి క్రమంలోనే పోలీసులు రేగా కాంతారావు పైకి వెళ్ళగా ఆగు ఆగు నేను రేగ కాంతారావునీ టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిని కొట్టకండి ఇదిగో నా కార్డు అంటూ చూపించిన ఘటన వెలుగులోకి వచ్చింది. పినపాక నియోజకవర్గం లో ఎన్ని రోజులు తన అనుచర గణం అరాచకాలే బయటపడ్డ తరుణంలో ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల సమయంలో రేగ కాంతారావు విశ్వరూపం బయటపడింది అంటూ పలువురు మండిపడుతున్నారు. ఇలాంటి అభ్యర్థి మరోసారి గెలిస్తే నియోజకవర్గంలో ప్రజల పరిస్థితి ఏమిటి అంటూ ప్రశ్నిస్తున్నారు.ప్రజా ప్రతినిధి వీధి రౌడీలా ప్రవర్తించడం ఎంతవరకు సబబు..?కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథంపినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే రేగా కాంతారావు గురువారం బయ్యారంలో జరిగిన ఘర్షణలో కాంగ్రెస్ కార్యకర్తలతో వీధి రౌడీల్లా ప్రవర్తించడం ఎంతవరకు సబబు అని పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామనాథం అన్నారు. ప్రశాంత వాతావరణంలో జరుగుతున్న క్రమంలో ప్రభుత్వ విప్ రేగా కాంగ్రెస్ కార్యకర్తలపై మండిపడి కొట్లాటకు దిగడం ఎంతవరకు న్యాయమని పైగా పోలీస్ స్టేషన్లో కేసులు పెట్టడం ఆయనకే తెలియాలని రామనాథం అన్నారు. మహిళలపై అలా ప్రవర్తించడం న్యాయం కాదని అన్నారు.



## ఓటు వేసిన చిరుమర్తి లింగయ్య

నార్కట్ పల్లి వార్తా మిర్రర్:నార్కట్ పల్లి మండలంలోని తన స్వగ్రామమైన బ్రాహ్మణవెల్లెంలలో ఓటు హక్కును వినియోగించుకున్న బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య......

## కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసిన ఆలేరు నియోజకవర్గం ప్రజలకు ధన్యవాదములు. బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట :నవంబర్ 30 (వార్త మిర్రర్ న్యూస్ ) ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య ఈ ఎన్నికల ఓటు వేసిన ప్రజందరికి ధన్యవాదములు తెలిపినారు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలతో తమ బ్రతుకులు మారుతాయిని యువత అన్నివర్గాల ప్రజలు నమ్మకంతో ఓటు వేస్తారని అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ ల పై ప్రజలు పూర్తి విశ్వాసం తొ ఉన్నారని అందుకే కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేస్తారని అన్నారు



## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గురువారం పట్టణంలో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 7 గంటల నుండి ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం కాగా సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగింది. రాష్ట్రవ్యాప్తంగా సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్ జరుగుతున్నప్పటికీ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన రాష్ట్రంలోని 13 నియోజకవర్గాలలో సాయంత్రం నాలుగు గంటల వరకే పోలింగ్ ముగియనుండగా చెన్నూరు నియోజకవర్గంలో సైతం నాలుగు గంటలకే ఓటింగ్ ముగిసింది. నాలుగు గంటల అనంతరం సైతం పోలింగ్ కేంద్రాలలో క్యూ లైన్ లో ఉన్న ఓటర్లకు ఓటు హక్కు వినియోగించే అవకాశం ఉన్నదని ఎన్నికల అధికారులు తెలిపారు. కాగా సాయంత్రం 5గంటల వరకు అందిన సమాచారం మేరకు చెన్నూరు నియోజకవర్గంలో 74.61శాతం ఓటింగ్ జరిగినట్లు చెన్నూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సిడం దత్తు తెలియవచ్చింది.నియోజకవర్గంలోని పలు పోలింగ్ కేంద్రాలలో ఈవీఎం మెషిన్లు మొరాయించడంతో ఓటింగ్ ప్రక్రియ నెమ్మదిగా సాగింది. చెన్నూరు నియోజకవర్గం లో 1,88,283ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 94071మంది,స్త్రీ లు 94201,ఇతరులు 08మంది కలరు. వీరిలో పురుషులు 69364 మంది 73.73శాతం,స్త్రీ లు 71111మంది 75.49శాతం,ఇతరులు 02మంది 25శాతం,మొత్తం 1,40,477మంది 74.61శాతంతో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.కాగా మండలంలోని పొన్నారం నియోజకవర్గంలోని పలు పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల అధికారులు,పోలీసులు తలుపులు మూసి, ఓటింగ్ నిర్వహిస్తుండగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల అభ్యర్థి గడ్డం వివేక్ వెంకటస్వామి,ఆయన కుమారుడు గడ్డ వంశీకృష్ణ అభ్యంతర వ్యక్తం చేశారు. ఎన్నికల అధికారులు ఓటర్ల రద్దీ ఎక్కువ ఉన్న కారణంగా రద్దీని నియంత్రించేందుకు తలుపులు వేసామని సమాధానం చెప్పినప్పటికీ,ఇది సరైన పద్ధతి కాదని వారు అధికారులను నిలదీశారు. ఈ క్రమంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోటాపోటీ నినాదాలు చేసుకోవడంతో స్వల్ప ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు ఇరు వర్గాలకు సర్దిచెప్పి అక్కడి నుంచి పంపించి వేశారు.ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.కాగా డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాలు వెల్లువడనున్నాయి.



## ఓటు హక్కును వినియోగించుకున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం

నకిరేకల్ వార్త మిర్రర్:తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల నేపథ్యంలో నకిరేకల్ మున్సిపల్ కేంద్రంలోని వాసవి నగర్ పోలింగ్ కేంద్రం వద్ద నకిరేకల్ కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం కుటుంబ సమేతంగా తమ ఓటుహక్కువినియోగించుకుంటున్నారు



## వీరు ముగ్గురు మొదటి సారి ఓటు వినియోగించుకున్నారు



## మేడిపల్లి మరియు భీమారం మండలాల్లో ప్రశాంతంగా జరిగిన పోలింగ్ కేంద్రాలు

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి, నవంబర్ 30:వేములవాడ నియోజకవర్గం లోని మేడిపల్లి మరియు భీమవరం మండలంలోని అసెంబ్లీ ఎన్నికల్లో 2023లో నవంబర్ 30 గురువారం రోజున ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి ఓట్లు వేసి వెళ్లారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పోలింగ్ అయిన లిస్టులు:పోరుమల్ల గ్రామంలో 3338 ఓటర్లకు 2687 ఓట్లు పోల్ అయినవి .గుండ్ల పెల్లి గ్రామంలో 469 ఓటర్లకు 360 ఓట్లు పోల్ అయినవి .కట్లెకుంట గ్రామంలో 3350 ఓట్లకు 2605 ఓట్లు పోల్ అయినవి .తొంభరావుపేట గ్రామంలో 1159 ఓట్లకు 970 ఓట్లు పోల్ అయినవి .మేడిపల్లిలో 4488 ఓట్లకు గాను 3471 ఓట్లు పోల్ అయినవి .కొండాపూర్ గ్రామంలో 3542 ఓట్లకు గాను 2653 ఓట్లు పోల్ అయినవి. విలయతాబాద్ గ్రామంలో 396 ఓట్లకు 329 ఓట్లు పోల్ అయినవి .కాచారం గ్రామంలో 1540 ఓట్లకు 1235 ఓట్లు పోల్ అయినవి. కల్వకోట గ్రామంలో 1550 ఓట్లకు 1242 ఓట్లు పోల్ అయినవి .వల్లం పెల్లి గ్రామంలో 1935 ఓట్లకు గాను 1508 ఓట్లు పోలైనవి .మాచాపూర్ గ్రామంలో 644 ఓట్లకు 556 కోట్లు పోల్ అయినవి .దమ్మన్నపేట గ్రామంలో 1302 ఓట్లకు గాను 1034 ఓట్లు పోల్ అయినవి .మన్నెగూడ గ్రామంలో 3076 ఓట్లకు గాను వేల2408ఓట్లు పోల్ అయినవి. ఈదుల లింగంపేట గ్రామంలో 1305 ఓట్లకు గాను 1004 పోల్ అయినవి. రంగాపూర్ గ్రామంలో 666 ఓట్లకు 525 కోట్లు పోల్ అయినవి. వెంకట్రావుపేట గ్రామంలో 1546 ఓట్లకు ఒక వెయ్యి 1016 ఓట్లు పోల్ అయినవి .కమ్మర్ పేట గ్రామంలో 1113 ఓట్లకు 860 ఓట్లు పోల్ అయినవి .రాగోజిపేట గ్రామంలో 912 ఓట్లకు 738 ఓట్లు పోల్ అయినవి . వడ్డాడు గ్రామంలో 787 ఓట్లకు 623 కోట్లు పోల్ అయినవి .భీమారం గ్రామంలో 1787 ఓట్లకు 1422 ఓట్లు పోల్ అయినవి. దేశాయిపేట గ్రామంలో 1200 ఓట్లకు వెయ్యి1090 ఓట్లు పోల్ అయినవి. గోవిందారం గ్రామంలో 1670 ఓట్లకు 1240 ఓట్లు పోల్ అయినవి .పసునూరు గ్రామంలో 616 ఓట్లకు 490 ఓట్లు పోల్ అయినవి .మోత్కరావుపేట గ్రామంలో 887 ఓట్లకు 730 ఓట్లు పోల్ అయినవి .రాజలింగంపేట గ్రామంలో 1102 ఓట్లకు 857 ఓట్లు పోల్ అయినవి.మండల కేంద్రంలోని అన్ని గ్రామాల్లో యువత మహిళలు రైతులు మరియు వృద్ధులు వికలాంగులు సైతం స్వచ్ఛందంగా వచ్చి ఓటు వేసి వెళ్లారు .అంతేకాకుండా 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు కూడా వచ్చి ఓటు వేశారు.



## బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధులు, వికలాంగులు

శంకర్‌పల్లి: నవంబర్ 30: (వార్త మిర్రర్ న్యూస్): శంకర్‌పల్లి మండల మరియు మున్సిపల్ పరిధిలో గురువారం వృద్ధులు, వికలాంగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ బూత్ లకు వారిని తమ తమ కుటుంబ సభ్యులు వీల్ చైర్ లలో తీసుకువచ్చారు. ఎలక్షన్ కమీషన్ పోలింగ్ బూత్ ల వద్ద వీల్ చైర్ లు ఏర్పాటు చేసారు. వికలాంగులు, వృద్ధులకు పోలింగ్ కేంద్రాల వద్ద నిరీక్షణ చేయకుండా నేరుగా ఓటు వేసి వెళ్లేందుకు ఎలక్షన్ కమీషన్ ఆదేశాలు ఇచ్చింది. ఏ అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మున్సిపల్, మండల ఉద్యోగ సిబ్బంది, ఆశా వర్కర్లు ఉన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న మున్సిపాలిటీ ప్రజానీకం



చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మున్సిపల్ పరిధిలోని స్థానిక సింగల్ విండో కార్యాలయం వద్ద బూత్ 103,105 ఓటర్ తన ఓటును వినియోగించుకున్నారు 105 పోలింగ్ కేంద్రాలో మొత్తం 1042,పోలింగ్ నమోదైంది 893103 బూత్ నందు మొత్తం 1061,పోలింగ్ నమోదైంది 810 కావడం జరిగింది.

## ములుగులో 75.02 శాతం ఓటింగ్ నియోజకవర్గంలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు



వార్త మిర్రర్ ములుగు జిల్లా ప్రతినిది నవంబర్ 30ములుగు నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గురువారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ములుగు జిల్లా ఎన్నికల అధికారుల ఆధ్వర్యంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. 75.02 శాతం ఓటింగ్ జరిగింది అని ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. అక్కడక్కడా చెదురు ముదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ములుగు నియోజక వర్గంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బడే నాగజ్యోతి బరిలో నిలువగా,కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా దనసరి అనసూయ ఏ సీతక్క పోటీలో ఉన్నారు.బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి గా డాక్టర్ అజ్మీర ప్రహ్లాద్ బరిలో ఉన్నారు. బిఎస్పీ నుండి భూక్య జంపన్న పోటీలో ఉన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి స్వగ్రామం తాడ్వాయి మండలంలోని కాల్వపల్లి ప్రభుత్వ పాఠశాలలో తన ఓటువేసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దనసరి అనసూయ ఏ సీతక్క తన స్వగ్రామం ములుగు మండలం జగ్గన్నపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఓటు వేసి ఓటు హక్కును వినియోగించుకు న్నారు.బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అజ్మీర ప్రహ్లాద్ తన స్వగ్రామం ములుగు మండలం జగ్గన్నపేట గ్రామంలో ఓటువేసి ఓటుహక్కును వినియోగించుకున్నారు. ములుగు నియోజకవర్గం అటవీప్రాంతం పరిధిలో ఉండడంతో ఓటు వేసేందుకు సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే ఎలక్షన్ కమిషన్ అవకాశం కల్పించింది.దీంతో పోలింగ్ అధికారులు సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఉన్నవారికి మాత్రమే ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు.ములుగు జిల్లాలో పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ములుగు జిల్లా ఎస్పీ గాష్ ఆలం ఆధ్వర్యంలో ముందస్తు ప్రణాళికతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మొత్తానికి ములుగు నియోజకవర్గంలో ప్రశాంతంగా పోలింగ్ ముగియ డంతో అధికారులు, ఎన్నికల సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.



## ఓటు హక్కు వినియోగంలో చైతన్య గ్రామం తాజ్పూర్ గ్రామం 1068 ఓటర్లలో 1027 మంది ఓటు హక్కు వినియోగించుకున్న తాజ్పూర్ గ్రామం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధియాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్న అత్యధిక ప్రజలు తాజ్పూర్ గ్రామంలో ఓటర్ల సంఖ్య 1068 ఓటింగ్ లో పాల్గొన్న ప్రజల సంఖ్య 1027ు 96% పోలవడంతో తాజ్పూర్ గ్రామం యాదాద్రి భువనగిరి జిల్లాలో వెలుగులోకి వచ్చింది ఈ గ్రామంలో 90% ఓట్లు బిఆర్ఎస్ పార్టీకే లభించడం మరొక విశేషం తాజ్పూర్ గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్ సర్పంచ్ బొమ్మారం సురేష్ బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి బలమైన నాయకులుగా ఉంటూ గ్రామ ఓటర్లని చైతన్య పరుస్తూ ఓటు హక్కు ప్రతి ఒక్కరు వినియోగించాలని "వార్త మిర్రర్ దినపత్రిక" ద్వారా ప్రకటనలు చేస్తూ ప్రజలను చైతన్యపరిచిన నాయకులు తద్వారా తాజ్పూర్ గ్రామంలో ప్రతి గ్రామ పౌరుడు ప్రజలు ఓటు హక్కు వినియోగించుకున్నారు నేడు తాజ్పూర్ గ్రామం యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రత్యేక స్థానం పొందింది

## నకిరేకల్ నియోజకవర్గంలో ఏరియా వైస్ గా పోలింగ్ రిపోర్ట్

నకిరేకల్ వార్త మిర్రర్:1)రామన్నపేట లో మొత్తం 37929 వోట్స్ తో 85.85 శాతం నమోదు అయ్యింది2) చిట్యాల లో మొత్తం 40894 వోట్స్ తో 87.32 శాతం నమోదు అయ్యింది3) నార్కట్ పల్లి లో మొత్తం 36579 వోట్స్ తో 85.85 శాతం నమోదు అయ్యింది4) కట్టంగుర్ లో 32439 ఓట్ల తో 88.53 శాతం నమోదు అయ్యింది 5) నకిరేకల్ లో 42558 ఓట్ల తో 85.44 శాతం నమోదు అయ్యింది 6) కేతేపల్లి లో 26750 ఓట్ల తో 87.79 శాతం నమోదు అయ్యింది




## ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల పోలింగ్

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 30 ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా గురువారం నియోజకవర్గంలోని 4 మండలాల్లో జరిగిన పోలింగ్ వివరాలు ఇలా ఉన్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా 327583 ఓటర్లు ఉండగా నాలుగు మండలాల్లోని పలు గ్రామాలలో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. యాచారం మండలం 38489, మంచాల మండలం 33997, ఇబ్రహీంపట్నం మండలం 56578, అబ్దుల్లాపూర్మెట్ మండలంలో 116041ఓట్లు, మొత్తం 245105 ఓట్లు పోలయ్యాయి.74.82 శాతం పోలింగ్ జరిగిందని, రిటర్నింగ్ అధికారి అనంతరెడ్డి తెలిపారు పోలింగ్ కేంద్రాలలో నిర్వహించిన ఎన్నికల్లో ఓటర్లు ఎవరికి అంతు పట్టని విధంగా తమ ఓట్లను వినియోగించుకున్నట్లు తెలుస్తోంది. ప్రధాన పోటీ మాత్రం మూడు పార్టీల మధ్య కొనసాగినట్లు తెలుస్తోంది. నియోజకవర్గంలో ప్రధానంగా బీజేపీ,బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులకు పోటాపోటీగా ఓటర్లు ఓట్లు వేసినట్లు సమాచారం. ఇబ్రహీంపట్నంలో బిఆర్ఎస్ అభ్యర్థి మంచి రెడ్డి కిషన్ రెడ్డి ,కాంగ్రెస్ అభ్యర్థి మల్రెడ్డి రంగారెడ్డి, బిజెపి అభ్యర్థి నోమీల దయానంద గౌడ్ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఓటర్ల చేతిలో నేతల తలరాతలు 3తేదీవరకువేచి చూస్తే ప్రజలు ఎవరికి పట్టం కడతారో తెలుస్తుందని విశ్లేషకుల అభిప్రాయం.



## చింతపల్లి మండలంలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల పోలింగ్

చింతపల్లి, వార్తమిర్రర్ నవంబర్ 30 గురువారం అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో దేవరకొండ నియోజకవర్గం లోని చింతపల్లి మండలంలోని పలు గ్రామాలలో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 42064 ఓటర్లకుగాను 36615 ఓట్లు పోలయ్యాయి. మండలంలో మొత్తం 87.28 శాతం ఓటింగ్ జరిగింది. పోలింగ్ కేంద్రాలలో నిర్వహించిన ఎన్నికల్లో ఓటర్లు ఎవరికి అంతు పట్టని విధంగా తమ ఓట్లను వినియోగించుకున్నట్లు తెలుస్తోంది. ప్రధాన పోటీ మాత్రం మూడు పార్టీల మధ్య కొనసాగినట్లు తెలుస్తోంది. దేవరకొండ నియోజకవర్గంలో ప్రధానంగా బీజేపీ,బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులకు పోటాపోటీగా ఓటర్లు ఓట్లు వేసినట్లు సమాచారం. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఈ మూడు పార్టీల అభ్యర్థులకు అంతుచిక్కకుండా ఓటర్లు ఓట్లు వేసినట్టు స్థానిక ప్రజాప్రతినిధులు చెబుతున్నారు. అసలు అంచనాలకు అందకుండా ఈ ఎన్నికల్లో ఓటరు తమ తీర్పునివ్వబోతున్నట్లు తెలుస్తోంది.



## ఓటు హక్కును వినియోగించుకున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాలునాయక్

దేవరకొండ నవంబర్ 30 వార్త మిర్రర్ :దేవరకొండ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేనావత్ బాలునాయక్ దేవరకొండ మండలం కమలాపురం గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. కుటుంబసమేతంగా బాలు నాయక్ హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు వేసే దేవరకొండ నియోజకవర్గం ప్రజలు సమయస్ఫూర్తి ఉన్నవారన్నారు.



## వేముల వీరేశం పోలింగ్ బూత్ పరిశీలన

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మున్సిపాలిటీ హైస్కూల్ పరిధిలో పోలింగ్ బూత్ లను పరిశీలిస్తున్న నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పట్టణ అధ్యక్షులు జడల చిన్నమల్లయ్య మాజీ యమ్ పి టి సి ఎద్దులపూరి కృష్ణ చేగూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు



## చందంపేటలో కాంగ్రెస్ కార్యకర్తలపై బీఆర్ఎస్ నాయకులు విచక్షణ రహిత దాడి

### ఓటమి భయంతోనే బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారు

### కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్:

చందంపేట నవంబర్ 30 వార్త మిర్రర్ :ఓటమి భయంతోనే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు దాడి చేస్తున్నారని దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ అన్నారు. దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండలం కోరుట్ల గ్రామంలో గురువారం నాడు కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సరళని పరిశీలిస్తుండగా గ్రామ సర్పంచ్ ఉద్దేశపూర్వకంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు జాల నరసింహారెడ్డి తోపులాటకు ప్రయత్నించారు. అక్కడ అధికారుల సమన్వయంతో ఇరువురిని ఆపడంతో గొడవ సద్దుమణిగింది. ఇదే విషయమై కోరుట్ల గ్రామానికి జాల నరసింహారెడ్డి సోదరుడు జాల తిలక్ రెడ్డి వారి నాయకులతో పోలింగ్ ముగిసిన తర్వాత గ్రామానికి వెళ్ళగా గ్రామంలో ఉదయం జరిగిన విషయంపై చర్చించడానికి వెళ్లిన జాలి తిలక్ రెడ్డి వారి కార్యకర్తలపై పథకం ప్రకారమే గ్రామంలోకి వచ్చిన వెంటనే గ్రామంలోని బీఆర్ఎస్ సర్పంచ్ అనుచరులు ఒక్కసారిగా వారందరిపై కారం చల్లి గొడ్డలితో విచక్షణారహితంగా దాడి చేశారు.ఆ దాడి జరిగే సమయంలో పోలీస్ శాఖ వారు గ్రామంలో ఉండటంతో దాడి చేసేవారు అక్కడి నుండి పారిపోయారు. దాడిలో కొందరికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన వారు జాల తిలక్ రెడ్డి, పోలగోని నారయ్య, బొడ్డుపల్లి యాదయ్య, బొడ్డు అంజయ్య,ఎంద్ర కృష్ణ, తీవ్ర గాయాలతో నల్లగంటి శంకర్ అపస్మారక స్థితిలో ఉన్నారు. ఈ సంఘటనపై స్పందించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్ దేవరకొండ పట్టణంలో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో దేవరకొండ నియోజకవర్గం లో ఓడిపోతుందన్న భయంతోనే కాంగ్రెస్ పార్టీ నాయకులపై కార్యకర్తలపై దాడులకు దిగుతున్నారని ఆయన హత్యా రాజకీయాలు బీఆర్ఎస్ పార్టీ మానుకోకపోతే నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీకి నూకలు చెల్లినట్లే అని ఆయన గ్రామాలలో తండాలలో ప్రజలు స్వచ్ఛందంగా వారి యొక్క ఓటును వినియోగించుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని వచ్చేది కాంగ్రెస్ పార్టీ అనే ప్రభుత్వమే అని జీర్ణించుకోలేక కార్యకర్తలపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు విచక్షణ రహితంగా దాడులకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు.ఇలాంటి దుర్మార్గమైన రాజకీయాలు చేయవద్దని ఆయన అన్నారు. ఎన్నికలవేళ ఇలాంటి సంఘటనలు పునరావృతంగా పోలీసు వారు దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. దేవరకొండ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని జీర్ణించుకోలేకనే ఇలాంటి దాడులకు పాల్పడుతున్న వారిపై పోలీస్ శాఖ వారు ఇకనైనా స్పందించాలని ఆయన అన్నారు. వారితోపాటు దేవరకొండ ఎంపీపీ నల్లగాసు జాను యాదవ్, దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడత్యా దేవేందర్, రైతుబంధు సిరందాసు కృష్ణయ్య దేవరకొండ పట్టణ అధ్యక్షులు యూనుస్,దేవరకొండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పున్న వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోతి యుగంధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణు ధర్ రెడ్డి తదితరులు ఆయనతో పాటు ఉన్నారు.

## మేడ్చల్ జిల్లాలో 51 శాతం పోలింగ్

కాప్రా,వార్త మిర్రర్,నవంబర్30:మేడ్చల్- మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని ఐదు నియోజకవర్గంలో 51 శాతం పోలింగ్ నమోదయింది.మేడ్చల్ నియోజకవర్గంలో 58 శాతం,మల్కాజ్గిరి నియోజకవర్గంలో49 శాతం, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 55 శాతం, కూకట్పల్లి నియోజకవర్గంలో 45 శాతం, ఉప్పల్ నియోజకవర్గంలో 50 శాతం పోలింగ్ నమోదయింది.పోలింగ్ కేంద్రాలకు సెల్ ఫోన్లు అనుమతించకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు.సెల్ ఫోన్ డిపాజిట్ కేంద్రాలు లేకపోవడంతో ఓటు వేయకుండానే ఓటరు ఇంటిదారి పడుతున్నాడు.సెల్ ఫోన్లు డిపాజిట్ చేసే సౌకర్యం కల్పించకపోవడంతో నిర్వాహకులపై మండిపడుతున్నారు.



## చెరుకుపల్లి ఓటింగ్ కేంద్రాల వద్ద బీఆర్ఎస్ కరపత్రాల కలకలం పట్టించుకోని ఎన్నికల అధికారులు

డిండి (గుండ్లపల్లి) నవంబర్ వార్త మిర్రర్ 30 :ఓటర్లను ధనం, మద్యంతోను కాకుండా ఓటింగ్ జరిగే ప్రదేశాలలో ఓటర్లను మభ్యపెట్టేందుకు అధికార బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓటు వేసేందుకు వచ్చే ప్రజలను మభ్య పెట్టేందుకు తమ గుర్తులు ప్రత్యేకంగా చూపించడానికి సంకేతాలుగా బిఆర్ఎస్ పార్టీ కరపత్రాలను ఓటు వేసే ప్రదేశంలో పడవేశారు. వివరాల్లోకెళ్తే దేవరకొండ నియోజకవర్గం డిండి మండలం చెరుకుపల్లి గ్రామం పోలింగ్ సెంటర్ 153 ,154 పరిధిలో బూతు సమీపంలోఅధికార బీఆర్ఎస్ కరపత్రాలు ఓటర్లను ఆకర్షించేందుకు నాయకులు ఓట్లను దండుకునేందుకు ప్రభుత్వ అధికారులు ప్రకటించిన సూచనలను ధిక్కరిస్తూ కరపత్రాలను అక్కడ వేయడం చర్చాంచశనియం. అక్కడ సమీప బూత్ ఎన్నికల అధికారులు చోద్యం చూస్తున్నారు తప్ప వాటిని అక్కడినుంచి తొలగించడం లేదు.ఈ సంఘటనపై కాంగ్రెస్ నాయకులు స్పందిస్తూ బిఆర్ఎస్ ఓట్లను దండుకోవడానికి ఓటమి భయంతో ప్రజలను మభ్యపెడుతుంది అని కాంగ్రెస్ నాయకులు మండిపడుతున్నారు..



## కేసీఆర్ పాలనే తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష:

### ఎగ్జిట్ పోల్స్ లోనూ సత్తా చాటిన గులాబీ పార్టీ

### నియోజకవర్గంలో కారు గుర్తుపై ఓటేసిన ఓటర్లకు ధన్యవాదములు

### దేవరకొండ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్ర కుమార్

దేవరకొండ నవంబర్ 30 వార్త మిర్రర్ :దేవరకొండ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్ దేవరకొండ మండలం రత్య తండలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ ఖిలపై మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.అసెంబ్లీ ఎన్నికల్లో దేవరకొండలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని దేవరకొండ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. కేసీఆర్ పాలనే తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష అని కొనియాడారు. దేవరకొండ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం ఇక్కడి మెజారిటీ ఓటర్లంతా కారు గుర్తుపై ఓటేశారని అన్నారు. కారు గుర్తుకు ఓటేసిన ఓటర్ మహాశయులకు ఆయన ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. తాజాగా, విడుదలైన ఎగ్జిట్ పోల్స్ అన్నీ బీఆర్ఎస్ కే అనుకూలంగా ఉన్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేస్తున్న ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలే గెలుపునకు, బీఆర్ఎస్ కు మళ్లీ పట్టం కట్టేందుకు బంగారు బాటలు వేయనున్నయని అన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో సబ్బండ వర్ణాల సంక్షేమంతో పాటుగా అన్ని వర్గాల అభ్యున్నతి కోసం మెజారిటీ ఓటర్లంతా మొగ్గు చూపారని అన్నారు. మార్పు రావాలి..కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో అసెంబ్లీ ఎన్నికల్లోకి అడుగుపెట్టిన కాంగ్రెస్ పార్టీ హామీలను ప్రజలు విశ్వసించ లేదన్నారు. దేవరకొండ నియోజకవర్గంలోని గడపగడపకూ అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలను పైనే నియోజకవర్గ ప్రజలంతా విశ్వసించి ఓటు నమోదు చేశారని అన్నారు. గత మూడు నెలల నుంచి నా గెలుపు కోసం అవిశ్రాంతంగా శ్రమించిన బీఆర్ఎస్ నేతలకు, ప్రజాప్రతి కార్యకర్తలకు, సోషల్ మీడియా వారియర్స్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.




## దేవరకొండ నియోజకవర్గం లో ముగిసిన ఎన్నికల పోలింగ్

దేవరకొండ నవంబర్ 30 వార్త మిర్రర్ :దేవరకొండ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసింది. దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా మొత్తం 251622 ఓట్లు ఉండగా 187432 ఓట్లు పోల్ అయ్యాయి.74.49 శాతం పోలింగ్ నమోదైంది.ఉదయం నుంచే మందకొడిగా ప్రారంభమైన పోలింగ్ నియోజకవర్గ వ్యాప్తంగా వ్యాప్తంగా మధ్యాహ్నం 1గంటకు 36.68శాతం మాత్రమే నమోదైంది. అప్పటిదాకా దేవరకొండ చందంపేట పీఏపల్లి మండలాలలో మధ్యాహ్నం తర్వాతా ఓటర్లు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు చేరుకోవడంతో ఓటింగ్ శాతం పెరుగుతూ 3గంటలకు 63.94శాతంకు, సాయంత్రం 5గంటల కల్లా 74.49శాతంకు చేరుకుంది. ఇంకా పలు పోలింగ్ కేంద్రాల్లో క్యూలైన్లలో ఓటర్లు వేచి ఉండటంతో పోలింగ్ శాతం మరింత పెరగనుంది. దేవరకొండ నియోజకవర్గ ఎన్నికల పోరులో గెలిచేది ఎవరు? అనేది ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు ప్రకారం ఈసారి ఓటరు దేవుడు ఎవరికి పట్టం కట్టాడు?ఏ పార్టీ అధికారంలోకి రానుంది? అన్నది తెలియాలంటే డిసెంబర్ 3వరకు ఆగాల్సిందే.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ముగిసింది. ఓటర్లు తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు. అభ్యర్థుల భవితవ్యం ఈవీఎం బాక్సుల్లో నిక్షిప్తమైంది. డిసెంబర్ 3న ఫలితం వెలువడనుంది.దేవరకొండ నియోజకవర్గం లో హోరాహోరీగా జరిగిన ఎన్నికల్లో ఎవరు గెలవబోతున్నారు? తెలంగాణ ప్రజలు మార్పు కోరుకోని కాంగ్రెస్కు ఓటు వేశారా??ప్రజా తీర్పు ఏ విధంగా ఉండనుంది? అనేది ఆసక్తికరంగా మారింది.

# క్రీడలు

## కెప్టెన్‌గా రోహిత్ శర్మ ఉండాల్సిందే..?



వన్డే ప్రపంచకప్‌లో టీమిండియా అద్భుత ప్రదర్శన చేసినా ఫైనల్‌లో దురదృష్టం వెక్కిరించింది. ఆస్ట్రేలియా చేతిలో భారత జట్టు పరాజయం పాలైంది. ప్రపంచకప్ తర్వాత ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్ ఉన్నప్పటికీ.. దక్షిణాఫ్రికా పర్యటనతోనే టీమిండియాకు అసలైన పరీక్ష ప్రారంభం కానుంది. దక్షిణాఫ్రికాతో డిసెంబర్ 10 నుంచి సిరీస్ ప్రారంభం కానుంది, దీనికి గురువారం (నవంబర్ 30) జట్టును ప్రకటించవచ్చు. అయితే, ఈ సిరీస్‌లో కెప్టెన్ రోహిత్ శర్మ మూడు ఫార్మాట్‌లకు అందుబాటులో ఉంటాడా లేదా అనే సందేహం ఇంకా మిగిలి ఉంది. విరాట్ కోహ్లీ ఇప్పటికే వైట్ బాల్ ఫార్మాట్‌కు దూరమయ్యాడు. కాబట్టి రోహిత్ శర్మ ఇక్కడ అందుబాటులో ఉండాలని అందరూ భావిస్తున్నారు. ఇక సౌతాఫ్రికా టూర్ గురించి మాట్లాడుకుంటే టీమ్ ఇండియా ఇక్కడ 3 టీ20, 3 వన్డేలు, రెండు టెస్టు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. మొత్తం జట్టును బీసీసీఐ గురువారం ప్రకటించే అవకాశం ఉందని భావిస్తున్నారు. ప్రపంచ కప్ తర్వాత, సీనియర్ ఆటగాళ్లు విశ్రాంతి తీసుకుంటున్నారని, మిగిలిన జట్టు ఆస్ట్రేలియాతో సిరీస్ ఆడుతున్నారని మీకు తెలియజేద్దాం. దక్షిణాఫ్రికా పర్యటన ముఖ్యమైనది. పైగా చాలా కీలకం. కాబట్టి టీమ్ ఇండియా బలమైన టీమ్‌ను పంపాలని భావిస్తోంది. ఇక ఈ టూర్‌లో టెస్టు సిరీస్‌కు మాత్రమే అందుబాటులో ఉంటానని విరాట్ కోహ్లీ ఇప్పటికే సూచించినందున, మరికొందరు ఆటగాళ్లకు అవకాశం లభించే అవకాశం ఉంది. వన్డే ప్రపంచకప్ ఫైనల్‌లో ఓటమితో రోహిత్ శర్మ పూర్తిగా సైలెంట్ అయిపోయాడు. ఫైనల్ తర్వాత అతను ఎక్కడా కనిపించలేదు. ఆసీస్ చేతిలో ఓటమి తర్వాత ఏడుస్తూ డ్రెస్సింగ్ రూమ్‌కి వెళ్లిన దృశ్యం అందరికీ గుర్తుంది. ఇప్పుడు దక్షిణాఫ్రికా టూర్ నుంచి కొత్త ఛాలెంజ్ మొదలుకానుంది. కోహ్లీ లాంటి సీనియర్ ఆటగాడు ఇక్కడ లేనందున, రోహిత్ అందుబాటులో ఉండాలని బోర్డు కోరుకుంటుంది.

జూన్‌లో జరగనున్న టీ20 వరల్డ్‌కప్‌కు రోహిత్ అందుబాటులో ఉంటే ఇప్పటి నుంచే తగిన ప్రణాళికలను సిద్ధం చేసుకునే అవకాశం ఉంది. అయితే టీ20 ప్రపంచ కప్ 2022 సెమీ-ఫైనల్‌లో ఓటమి తర్వాత రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్‌లో మ్యాచ్ లు ఆడలేదు. రోహిత్ దక్షిణాఫ్రికా సిరీస్‌కు అందుబాటులో ఉంటే ఐపీఎల్‌తో పాటు టీ 20 ప్రపంచ కప్‌కు కూడా సిద్ధం కావచ్చు.

## గిల్ కామెంట్స్ హార్ధిక్‌ను ఉద్దేశించేనా?



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024లో గుజరాత్ టైటాన్స్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ వ్యవహరించనున్నాడు. హార్దిక్ పాండ్యా గుజరాత్ జట్టును వీడి ముంబై ఇండియన్స్‌కు తిరిగి వచ్చినందున ఈ యువ ఆటగాడికి కీలక బాధ్యతలు అప్పగించించారు. ఇప్పటికే ఆటగాడిగా తనను తాను నిరూపించుకున్న గిల్ కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించేందుకు కూడా సిద్ధమయ్యాడు. అయితే గుజరాత్ టైటాన్స్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన వెంటనే శుభ్‌మన్ గిల్ చేసిన కొన్ని కామెంట్స్ దుమారం రేపుతున్నాయి. ముఖ్యంగా ఇటీవలే గుజరాత్ కు గుడ్ బై చెప్పిన హార్దిక్ పాండ్యానే ఉద్దేశించే గిల్ ఇలా మాట్లాడాడంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. కెప్టెన్సీ స్వీకరించిన తర్వాత గిల్ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోను గుజరాత్ టైటాన్స్ తమ అధికారిక ట్విట్టర్ ఖాతాలో షేర్ చేసింది. అందులో గిల్ లాయల్టీ (విధేయత) అంటూ మాట్లాడాడు. దీంతో ఒక్కసారిగా హార్దిక్ పాండ్యా మళ్లీ వార్తల్లోకి వచ్చాడు. కెప్టెన్సీ అనేక రకాల బాధ్యతలతో కూడి ఉంటుందని మనకు తెలుసు, అందులో కష్టపడి పనిచేయడం ముఖ్యమని, అందులో విధేయత కూడా ఒకటని గిల్ అన్నాడు. గిల్ లాయల్టీ అనే పదాన్ని ఉపయోగించిన వెంటనే నెటిజన్లు హార్దిక్ పాండ్యాను ట్రోల్ చేయడం ప్రారంభించారు. గత రెండు సీజన్లలో గుజరాత్ కెప్టెన్‌గా ఉన్న అతను అకస్మాత్తుగా ముంబై ఇండియన్స్ జట్టులో చేరిన సంగతి తెలిసిందే.

'ఐపీఎల్‌లో ఆడటం ప్రతి ఆటగాడి కల. నాకు 7-8 ఏళ్ల వయసు ఉన్నప్పుడు ఐపీఎల్ మొదలైంది.

ఇప్పుడు ఆ లీగ్‌లో ఒక జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించడం పెద్ద విషయం. కెప్టెన్సీకి క్రమశిక్షణ, కృషి, విధేయత చాలా అవసరం. నేను చాలా మంది పెద్ద కెప్టెన్ల జట్లలో ఆడాను. వారి నుంచి నేను నేర్చుకున్నది ఐపీఎల్‌లో నాకు ఉపయోగపడుతుందనుకుంటున్నా' అని గిల్ చెప్పుకొచ్చాడు.

## స్వదేశానికి వెళ్లిపోయిన మ్యాక్స్‌వెల్..



టీమ్ ఇండియాతో జరుగుతోన్న 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ఆస్ట్రేలియా అద్భుతంగా పునరాగమనం చేసింది. ఈ సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌ల్లో టీమిండియా విజయం సాధించింది. అయితే మూడో మ్యాచ్‌లో ఆస్ట్రేలియా విజయం సాధించి సిరీస్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. కాబట్టి సిరీస్‌లో నాలుగో మ్యాచ్ మరింత ఆసక్తికరంగా మారింది. సిరీస్‌లో నిలవాలంటే ఆస్ట్రేలియా నాల్గవ మ్యాచ్‌లో ఎలాగైనా గెలవాలి. అదే సమయంలో ఈ మ్యాచ్ గెలిస్తే టీమ్ ఇండియా సిరీస్ కైవసం చేసుకుంటుంది. రాయ్‌పూర్ వేదికగా భారత్, ఆస్ట్రేలియా మధ్య నాలుగో టీ20 మ్యాచ్ జరగనుంది. శుక్రవారం (డిసెంబర్ 1)న షహీద్ వీర్ నారాయణ్ సింగ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఇరు జట్లు తలపడనున్నాయి. ఈ మైదానంలో ఇది తొలి అంతర్జాతీయ టీ20 మ్యాచ్ కాగా ఇంతకు ముందు ఈ మైదానంలో ఒకే వన్డే మ్యాచ్ జరిగింది. ఇందులో న్యూజిలాండ్ జట్టుపై టీమిండియా 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. కాగా గౌహతిలోని బర్సపరా క్రికెట్ స్టేడియంలో మంగళవారం జరిగిన మూడో టీ20లో ఆస్ట్రేలియా ఏడు వికెట్ల తేడాతో భారత జట్టుపై ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. దీంతో ఇరు జట్లకు నాలుగో టీ20 మ్యాచ్ నిర్ణయాత్మకంగా మారింది.

## టీమిండియా హెడ్ కోచ్ అతనే..



ప్రతిష్ఠాత్మక వన్డే ప్రపంచకప్ ఫైనల్ లో పరాజయం తర్వాత టీమిండియా ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ ను కొనసాగిస్తారా? లేదా మారుస్తారా? అనే సందేహాలు వ్యక్తమయ్యాయి. ద్రవిడ్ స్థానంలో హైదరాబాదీ ప్లేయర్ వీవీఎస్ లక్ష్మణ్‌ను కోచ్‌గా తీసుకుంటారని ఊహాగానాలు కూడా వచ్చాయి. ఈ రూమర్లన్నింటికి చెక్ పెడుతూ తాజాగా హెడ్ కోచ్ విషయంపై బీసీసీఐ అధికారిక ప్రకటన వెలువరించింది. భారత జట్టు ప్రధాన కోచ్‌గా రాహుల్ ద్రవిడ్‌ను కొనసాగిస్తున్నట్లు బీసీసీఐ తెలిపింది. దీంతో అతను ఇప్పుడు టీమిండియాతో కలిసి కలిసి దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లనున్నాడు. మళ్లీ ప్రధాన కోచ్‌గా బాధ్యతలు చేపట్టడంపై రాహుల్ ద్రవిడ్ సంతోషం వ్యక్తం చేశాడు. తనపై నమ్మకం ఉంచిన బీసీసీఐకి కృతజ్ఞతలు తెలిపాడు. తన ప్రణాళికకు, విజన్‌కు బీసీసీఐ ఎప్పుడూ మద్దతు ఇస్తుందని రాహుల్ ద్రవిడ్ చెప్పాడు. తన కోసం ఎన్నో త్యాగాలు చేసిన కుటుంబ సభ్యులకు రాహుల్ ద్రవిడ్ కృతజ్ఞతలు తెలిపాడు. ప్రపంచకప్ తర్వాత తన ముందు కొత్త సవాళ్లు ఉన్నాయని, వాటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని రాహుల్ ద్రవిడ్ తెలిపాడు. మరోవైపు బీసీసీఐ ప్రెసిడెంట్ రోజర్ బిన్నీ, సెక్రటరీ జై షా కూడా టీమ్ ఇండియాతో కలిసి ఉన్నందుకు రాహుల్ ద్రవిడ్‌కి ధన్యవాదాలు తెలిపారు.

ద్రవిడ్ ప్రస్థానం అద్భుతమని జై షా అన్నాడు. ప్రపంచకప్‌లో టీమిండియా వరుసగా 10 మ్యాచ్‌లు గెలిచి తన సత్తాను నిరూపించుకుంది, ఇందులో రాహుల్ ద్రవిడ్ పాత్ర చాలా ఉంది. ఈ ప్రదర్శన కారణంగా రాహుల్ ద్రవిడ్ మళ్లీ ప్రధాన కోచ్ అయ్యే అర్హత సాధించాడని జై షా అన్నాడు. బీసీసీఐ అధ్యక్షుడు రాహుల్ ద్రవిడ్ ముందుకు వెళ్లేందుకు అన్ని విధాలా సాయం చేస్తామని స్పష్టం చేశారు. ప్రధాన కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ కాంట్రాక్టును ఎంతకాలం పొడిగించారనేది వెల్లడికాకపోయినా అతని ముందు పెద్ద సవాల్ ఉందని బీసీసీఐ స్పష్టం చేసింది. టీ20 ప్రపంచ కప్ వచ్చే ఏడాది జూన్‌లో జరగనుంది. ఈ మెగా టోర్నీనే లక్ష్యంగా చేసుకుని ద్రవిడ్ తన ప్రణాళికలను అమలు చేయనున్నాడు.

# జాతీయం - అంతర్జాతీయం

## రెండేళ్లుగా బిల్లులను ఎందుకు తొక్కిపట్టారు?



న్యూఢిల్లీ : కేరళ శాసనసభ ఆమోదించిన బిల్లులను ఏళ్ల తరబడి తొక్కిపట్టిన గవర్నర్ అరిఫ్ మహ్మద్ ఖాన్ చర్యను సుప్రీం కోర్టు తీవ్రంగా ఆక్షేపించింది. శాసన తయారీ ప్రక్రియను పాజ్ చేసే అధికారం గవర్నరకు లేదని స్పష్టం చేసింది. ఇటువంటి చర్యలను ఎంతమాత్రం అనుమతించబోమని చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పింది. విచారణ జరగడానికి ముందు రోజు గవర్నరు ఒక బిల్లును ఆమోదించి, మిగతా ఏడు బిల్లులను రాష్ట్రపతి పరిశీలనకు నివేదించారని అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి బుధవారం కోర్టుకు తెలియజేశారు. దీనిపై స్పందించిన సుప్రీం కోర్టు 'రెండేళ్లుగా గవర్నర్ ఏం చేస్తున్నారు? బిల్లులు ఎందుకు నిలిపిఉంచారు?. ఇంతకాలం పాటు బిల్లులను తొక్కిపట్టడానికి కారణం ఎందుకు చెప్పలేదు అని ప్రశ్నించింది. ఈ వ్యవహారంలో కోర్టు జోక్యం చేసుకోవడంతో బిల్లులను రాష్ట్రపతికి పంపారు. చట్టాలను రూపొందించే శాసనసభల అధికారాల్లో జోక్యం చేసుకునే విధంగా గవర్నర్ అధికారాలను దుర్వినియోగం చేయరాదు. గవర్నర్‌కు రాజ్యాంగ బాధ్యత ఉంది. అది నెరవేరలేదని తేలితే కోర్టు జోక్యం చేసుకోవాల్సి ఉంటుంది. లేకుంటే ప్రజలే మనల్ని అడుగుతారు" అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ తీవ్రంగా మండిపడ్డారు.రాష్ట్ర అసెంబ్లీ అమోదించిన బిల్లులకు అంగీకారం తెలపకుండా గవర్నర్ ఉద్దేశపూర్వకం గానే జాప్యం చేస్తున్నారని కేరళ ప్రభుత్వ తరపు న్యాయవాది కెకె వేణుగోపాల్ వాదించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం, బిల్లులపై గవర్నర్లు నిర్ణయాలు తీసుకునే విషయంలో సుప్రీంకోర్టు స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేయాలన్న డిమాండ్‌ను పరిశీలిస్తామని సుప్రీంకోర్టు పేర్కొంది.

## ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవచ్చు

న్యూఢిల్లీ : ఆరోగ్య కార్మికులకు చట్టపరమైన రక్షణ కల్పించే విషయాన్ని ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవచ్చని పార్లమెంటరీ ప్యానెల్ తెలిపింది. కొన్ని సమయాల్లో బంధువులు, రోగుల సంబంధీకుల నుంచి హింసను ఎదుర్కొనే ఆరోగ్య కార్యకర్తలకు తగిన చట్టపరమైన రక్షణలను ప్రవేశపెట్టడాన్ని ప్రభుత్వం పరిగణించవచ్చని స్పష్టం చేసింది.ప్రతిపాదిత మూడు క్రిమినల్ చట్టాలను పరిశీలించిన బీజేపీ ఎంపీ బ్రిజ్ లాల్ నేతృత్వంలోని హోం వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ.. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని 115వ క్లాజ్ కింద నిబంధనలను ప్రవేశపెట్టాలని అభ్యర్థిస్తూ వివిధ వైద్య సంఘాలు సమర్పించిన మెమోరాండంపై చర్చించింది. ఏ ఇతర వృత్తులలో కాకుండా, చికిత్స సమయంలో రోగులు మరణించిన సందర్భాల్లో ఆరోగ్య సంరక్షణ నిపుణులు రోగుల బంధువుల ద్వారా హింసాత్మక దాడులకు గురవుతారని ప్యానెల్ ముందు సమర్పించినట్టు కమిటీ తన నివేదికలో పేర్కొన్నది. ఆరోగ్య సంరక్షణ సిబ్బందిపై ఇటువంటి హింసాత్మక దాడులు దేశవ్యాప్తంగా ప్రబలంగా ఉన్నాయనీ, ఆరోగ్య కార్యకర్తల ప్రయోజనాల కోసం కొన్ని చట్టపరమైన రక్షణలను అందించాల్సిన అవసరం ఉన్నదని వైద్య సంఘాలు కమిటీకి తెలిపాయి. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తన ప్రతిస్పందనలో.. సాధారణ శిక్షా నిబంధనలు అందరికీ వర్తిస్తాయనీ, ఏ తరగతి వ్యక్తికి శిక్షా చట్టాలలో ఎటువంటి వ్యత్యాసం చూపబడదని పేర్కొన్నది. చట్టం దృష్టిలో అందరూ సమానమేనని హోం మంత్రిత్వ శాఖ నొక్కి చెప్పింది. వైద్యులు, ఇతర ఆరోగ్య సంరక్షణ నిపుణుల కోసం ప్రత్యేక సదుపాయం కల్పించడం వలన మీడియా వ్యక్తులు, న్యాయవాదులు, బ్యాంకర్లు, చార్టెడ్ అకౌంటెంట్లు వంటి ఇతర నిపుణుల నుంచి ఇలాంటి డిమాండ్లు తలెత్తవచ్చని హోం మంత్రిత్వ శాఖ గమనించింది.

## 'న్యూయార్క్‌లో హత్యకు కుట్ర పన్నింది ఆ భారతీయుడే'!



అమెరికాలో నివసిస్తున్న ఒక సిక్కు వేర్పాటువాది హత్యకు భారత్ నుంచే కుట్ర జరిగిందని అమెరికా న్యాయ శాఖ ఒక ప్రకటనలో ఆరోపించింది. అమెరికన్-కెనడియన్ పౌరుడు, సిక్కు వేర్పాటువాది గురుపత్వంత్ సింగ్ పన్నూపై హత్యకు కుట్ర జరిగిందని పేర్కొంది. భారతీయ పౌరుడు నిఖిల్ గుప్తా ఈ కుట్రకు బాధ్యుడంటూ కేసు నమోదు చేసినట్లు యుఎస్ అటార్నీ ఒక ప్రకటనలో తెలియజేసింది. నిఖిల్ గుప్తాపై నేరం రుజువైతే, అతనికి గరిష్టంగా 20 సంవత్సరాల జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. కాగా ఈ ఆరోపణలపై అమెరికా నుంచి అందిన ఇన్‌పుట్‌పై విచారణ జరుపుతున్నట్లు భారత విదేశాంగ శాఖ తెలిపింది. కేసుకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించడానికి నవంబర్ 18న భారత ప్రభుత్వం ఉన్నత స్థాయి విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ అందించే వివరాల ఆధారంగా భారత ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టనుంది. ఇదిలాఉండగా నవంబర్ 20న గురుపత్వంత్ సింగ్ పన్నూపై జాతీయ దర్యాప్తు సంస్థ కేసు నమోదు చేసింది. ఎయిరిండియాలో ప్రయాణించే వ్యక్తులను భయాందోళనకు గురిచేసేలా పన్నూ సోషల్ మీడియా సందేశాలను జారీ చేశారని ఎన్ఐఏ ఆరోపించింది. ఎన్ఐఏ తెలిపిన వివరాల ప్రకారం ఎయిర్ ఇండియాలో ప్రయాణించేవారు ప్రమాదంలో ఉన్నారని పన్నూ సందేశం పంపాడు. నవంబర్ 19న ఎయిరిండియాకు అనుమతి ఇవ్వబోమని కూడా ఆయన పేర్కొన్నాడు.కాగా దీనికిముందు కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో కూడా ఇలాంటి ఆరోపణలు చేశారు. కెనడా పౌరుడు హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్యలో భారతీయ ఏజెంట్ల ప్రమేయం ఉందని ట్రూడో తీవ్ర ఆరోపణలు చేశారు. అయితే కెనడా ఆరోపణలన్నింటినీ భారత ప్రభుత్వం పూర్తిగా తోసిపుచ్చింది. కెనడాతో భారత ప్రభుత్వ దౌత్యపరమైన వివాదం ముగిసిన రెండు నెలల తర్వాత ఇప్పుడు అమెరికా న్యాయ శాఖ ఈ ప్రకటన వెలువరించడం విశేషం. నిషేధిత ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్‌కు హర్దీప్ సింగ్ నిజ్జర్ చీఫ్. భారత్‌కు మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టుల జాబితాలో ఉన్న ఇతను ఈ ఏడాది జూన్‌లో హత్యకు గురయ్యాడు. ఇతని హత్యపై వస్తున్న ఆరోపణలు రాజకీయ ప్రేరేపిత ఆరోపణలని భారత్ అభివర్ణించింది. దీనికి సంబంధించిన అధారాలను అందించాలని భారత ప్రభుత్వం కెనడాను కోరింది. అయితే కెనడా ఇప్పటివరకూ ఎలాంటి అధారాలు అందించలేదు.

## మళ్లీ భారత్‌పై కెనడా ప్రధాని ట్రూడో తీవ్ర వ్యాఖ్యలు



ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ నిజ్జర్ హత్య విషయంలో భారత్, కెనడా మధ్య చెలరేగిన దౌత్యపరమైన వివాదం.. మళ్ల రాజుకునేలా కనిపిస్తోంది. తాజాగా భారత్‌ను ఉద్దేశించి కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నిజ్జర్ హత్య కేసు దర్యాప్తులో భారత్? నుంచి తాము మరింత సహకారం కోరుతున్నట్లు ట్రూడో పేర్కొన్నారు. భారత్ ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించాలని.. కేసు దర్యాప్తుకు ఆదేశ సహకారం అవసరమని చెప్పారు. కాగా సిక్కు వేర్పాటువాది గురుపత్వంత్ సింగ్ పన్నూను అమెరికాలో హత్య చేసేందుకు జరిగిన కుట్రను భగ్నం చేసినట్లు అగ్రరాజ్యం ఇటీవల వెల్లడించిన విషయం తెలిసిందే. భారత ప్రభుత్వ ఉద్యోగితో కలిసి పనిచేసిన 52 ఏళ్ల నిఖిల్ గుప్తా.. పన్నూ?ను చంపడానికి కుట్ర పన్నినట్లు అమెరికా న్యాయ శాఖ బుధవారం తెలిపింది. ఈ క్రమంలో ట్రూడో మరోసారి ఈ తరహా వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఖలిస్తానీ వేర్పాటువాదుల హత్యకు కుట్ర విషయంలో యూఎస్ నుంచి వస్తున్న వార్తల గురించి తాము మొదటి నుంచి మాట్లాడుతున్నామని ట్రూడో ఈ సందర్భంగా అన్నారు. భారత్ దీనిని తీవ్రంగా పరిగణించాలని తెలిపారు. మరోవైపు నిజ్జర్ హత్య కేసులో కొనసాగుతున్న దర్యాప్తులో భారత్ మరింత పారదర్శకంగా వ్యవహరించాలని కోరుతున్నట్లు కెనడా విదేశాంగ మంత్రి మెలానీ జోలీ తెలిపారు. భారత్ తమ సహకారాన్ని పెంచాలని సూచించారు.ఇదిలా ఉండగా ఈ ఏడాది జూన్?లో ఖలిస్తానీ వేర్పాటువాదీ హర్‌దీప్ సింగ్‌నిజ్జర్ కెనడాలో హత్యకు గురయ్యాడు. ఈ ఘటన వెనక భారత ఏజెంట్ల హస్తం ఉందంటూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపించడంతో ఇరుదేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తలకు దారితీశాయి. అయితే ట్రూడో వ్యాఖ్యలను బారత్ తీవ్రంగా ఖండించింది. కెనడా ఆరోపణల్లో ఎలాంటి వాస్తం లేదని, నిరాధారమైనమైనవని కొట్టిపారేసింది.: 'న్యూయార్క్‌లో హత్యకు కుట్ర పన్నింది ఆ భారతీయుడే!

## నోబెల్ బహుమతి గ్రహీత హెన్రీ మృతి

వాషింగ్టన్ : అమెరికా విదేశాంగ విధానంలో చెరగని ముద్రవేసిన ప్రముఖ దౌత్యవేత్త, నోబెల్ బహుమతి విజేత హెన్రీ కిసింజర్ (100) మరణించారు. బుధవారం కనెక్టివిటీలోని నివాసంలో మరణించినట్లు కిసింజర్ అసోసియేట్స్ తెలిపింది. అమెరికా అధ్యక్షులు రిచర్డ్ నిక్సన్, జెరాల్డ్ ఫోర్డ్ హయాంలో విదేశాంగ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 1923 మే 7న జర్మనీలో కిసింజర్ జన్మించారు. 1938లో ఆయన కుటుంబం అమెరికాకు వలస వెళ్లింది. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో అమెరికా సైన్యంలో సేవలు అందించారు. హార్వర్డ్ నుంచి పట్టా పొందిన ఆయన అదే యూనివర్శిటీలో 17 ఏళ్ల పాటు ప్రొఫెసర్‌గా పనిచేశారు. ఆ సమయంలోనే ఆయన ప్రభుత్వ ఏజెన్సీలకు కన్సల్టెంట్‌గా కూడా వ్యవహరించారు. వియత్నాంలో విదేశాంగ శాఖకు మధ్యవర్తిగా సేవలు అందించారు. వందేళ్ల వయస్సులోనూ ఆయన చురుకుగా ఉండేవారు. వైట్‌హౌస్‌లో సమావేశాలకు హాజరుకావడంతో పాటు నాయకత్వ శైలిపై పుస్తకాన్ని ప్రచురించారు. ఈ ఏడాది జులైలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశమయ్యేందుకు ఆకస్మికంగా బీజింగ్‌లో పర్యటించారు.



# సినిమా





## ఇప్పటి వరకూ ఒకెత్తు 'సత్యభామ' ఒకెత్తు

కథ నచ్చడంతో సినిమా ఒప్పుకోవడమేకాక, సరాసరి కుటుంబంతో సహా హైదరాబాద్ వచ్చి సెటిలైపోయి షూటింగ్‌లో పాల్గొంటున్నది కాజల్ అగర్వాల్. అదీ కాజల్ నిబద్ధత.ప్రస్తుతం ఆమె 'సత్యభామ' అనే సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే. కుటుంబంతో సహా కాజల్ హైదరాబాద్‌లో సెటిలైంది ఈ సినిమా కోసమే.కథ నచ్చడంతో సినిమా ఒప్పుకోవడమేకాక, సరాసరి కుటుంబంతో సహా హైదరాబాద్ వచ్చి సెటిలైపోయి షూటింగ్‌లో పాల్గొంటున్నది కాజల్ అగర్వాల్. అదీ కాజల్ నిబద్ధత. ప్రస్తుతం ఆమె 'సత్యభామ' అనే సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే. కుటుంబంతో సహా కాజల్ హైదరాబాద్‌లో సెటిలైంది ఈ సినిమా కోసమే. ఇందులోని తన పాత్ర గురించీ, సినిమా గురించీ మీడియాతో మాట్లాడింది కాజల్. 'ఇందులో నేను పోలీస్ అధికారిగా నటిస్తున్నాను. శశికిరణ్ డైరెక్ట్ చేసిన 'మేజర్' సినిమా అంటే నాకు చాలా ఇష్టం. ఆయన నా 'సత్యభామ'కు దర్శకుడు కాకపోయినా సమర్పకుడు కావడం, స్క్రీన్‌ప్లే అందించడం చాలా ఆనందంగా ఉంది. 'భగవంత్ కేసరి' షూటింగ్ టైమ్‌లో శశికిరణ్ నాకీ కథ చెప్పారు. విని ఆశ్చర్యానికి లోనయ్యాను. అద్భుతమైన కథ, అత్యద్భుతమైన పాత్ర. వదులుకోకూడదని ఫిక్స్ అయిపోయి కుటుంబసమేతంగా హైదరాబాద్ వచ్చేశాను. అప్పట్నుంచి ఇక్కడే ఉంటూ, ఓవైపు బాబుని చూసుకుంటూ, మరోవైపు షూటింగ్‌లో పాల్గొంటున్నాను. ఇందులో నా పాత్ర పవర్‌ఫుల్‌గా ఉంటుంది. అందుకే మార్షల్ ఆర్ట్స్ కూడా నేర్చుకుంటున్నాను. ఈ పాత్ర పోషణ విషయంలో విజయశాంతిగారే నాకు ఇన్‌స్పిరేషన్. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని యాక్షన్ సీన్స్ చేస్తున్నా. ఇప్పటిదాకా నేను చేసిన పాత్రలన్నీ ఒకెత్తు. 'సత్యభామ' ఒక ఎత్తు. ఇప్పటికే 65శాతం షూటింగ్ పూర్తయింది.' అంటూ చెప్పుకొచ్చింది కాజల్ అగర్వాల్.

## శృతిహాసన్ లక్కీ హ్యాండ్

ఫ్లాపులతో కెరీర్ మొదలుపెట్టి గబ్బర్ సింగ్ లాంటి బ్లాక్ బస్టర్ తో ఒక్కసారిగా కెరీర్ ని రాకెట్ స్పీడ్ తో పరుగులు పెట్టించిన శృతి హాసన్ ఆ తర్వాత వరసగా మహేష్ బాబు, రవితేజ లాంటి స్టార్లతో జట్టుకట్టి వరస హిట్లను ఖాతాలో వేసుకుంది.అయితే ఆ ఆనందం ఎక్కువ కాలం నిలవలేదు. కాటమరాయుడు దెబ్బ గట్టిగానే పడింది. ఆఫర్లు ఆగిపోయాయి. తిరిగి రవితేజ క్రాక్ తో రీ ఎంట్రీ ఇచ్చి మరో మంచి విజయాన్ని సొంతం చేసుకుని కొత్త ఇన్నింగ్స్ మొదలుపెట్టింది. వాల్తేరు వీరయ్య, వీరసింహారెడ్డి రెండు హిట్టు కొట్టాయి. బాగానే ఉంది కానీ ముందులా తనకు అవకాశాలు క్యూ కట్టడం లేదు.ఇలాంటి ఫేజ్ లో ఒకే నెలలో రెండు టాలీవుడ్ రిలీజులు ఉండటం ఒకరకంగా అదృష్టమే. హాయ్ నాన్న డిసెంబర్ 7 వస్తోంది. ఇందులో మెయిన్ హీరోయిన్ కాదు కానీ కథకు కాస్త ముఖ్యమైన లింక్ ఉన్న స్పెషల్ సాంగ్ తో పాటు క్యామియో లాంటి స్కోప్ ఉందని అంటున్నారు. నిన్న రిలీజ్ చేసిన పాట ఇప్పటిదాకా వచ్చిన ఆల్బమ్ లో బెస్ట్ అనే ఫీడ్ బ్యాక్ తెచ్చుకుంది. దీనికన్నా అసలైన రచ్చ డిసెంబర్ 22 ఉంటుంది. ప్రభాస్ సలార్ లో కథానాయికగా నటించిన శృతి హాసన్ ఇప్పటిదాకా దాని గురించి బయట పెద్దగా మాట్లాడలేదు. టీజర్ టైంలో ట్వీట్ చేయడం తప్ప ఇంకేమి చెప్పలేదు. దర్శకుడు ప్రశాంత్ నీల్ తన హీరోయిన్లను రెగ్యులర్ స్టైల్ లో పాటల కోసం అన్నట్టు పెట్టడు. డెబ్యూ కన్నడ మూవీ ఉగ్రం, కెజిఎఫ్ రెండింటిలోనూ ఇది గమనించవచ్చు. అయితే సలార్ లో ఎలాంటి క్యారెక్టర్ ఆఫర్ చేశారనేది ఇంకా బయటికి రాలేదు.



## అందం .. ఆకర్షణ ఆమె సొంతం

ఒకప్పుడు తెలుగు సినిమాలలో తెలుగు ప్రాంతానికి చెందిన .. తెలుగు భాష వచ్చిన హీరోయిన్స్ మాత్రమే కనిపించేవారు. అందువలన తెలుగు కథలలో తెలుగుదనం ఉట్టిపడుతూ ఉండేది. ఆ తరువాత కాలంలో తెలుగు తెరపై తెలుగు హీరోయిన్స్ సంఖ్య తగ్గుతూ వచ్చింది. తెలుగు తెరపై బాలీవుడ్ హీరోయిన్స్ జోరు పెరుగుతూ పోయింది. ఒక దశ తరువాత తమిళ .. మలయాళ భామల రాక ఎక్కువైంది. అక్కడి హీరోయిన్స్ ఇక్కడ చక్రం తిప్పడం మొదలైంది. ఇప్పటికీ అదే పరిస్థితి నడుస్తోంది. ఇంత పోటీ ఉన్నప్పటికీ, తెలుగు తెరపై తమ జోరు చూపించాలనే ఉద్దేశంతో తెలుగు ప్రాంతాలకి చెందిన కొంతమంది హీరోయిన్స్ గట్టిగానే ట్రై చేస్తూ వెళ్లారు. అలాంటివారి జాబితాలో అంజలి .. స్వాతి రెడ్డి .. ఆనంది .. బిందుమాధవి కనిపిస్తారు. అయితే వీళ్లంతా తెలుగులో కంటే తమిళంలోనే ఎక్కువ గుర్తింపును తెచ్చుకున్నారు. ఈ నేపథ్యంలో లోనే వరంగల్ కి చెందిన ఈషా రెబ్బా కూడా గట్టి పట్టుదలతోనే ముందుకు వెళుతోంది. అవకాశాలను సంపాదించుకుంటోంది. ఫొటో షూట్ లతో తన గ్లామర్ ఎంతమాత్రం తగ్గలేదని నిరూపిస్తూనే ఉంటుంది. మంచి హైటూ .. ఆకర్షణీయమైన రూపం ఉన్న ఈషా రెబ్బాకి సరైన హిట్ పడితే, దశ తిరిగే అవకాశాలు ఇప్పటికీ పుష్కలంగానే ఉన్నాయనే విషయం ఈ పిక్స్ చూస్తే అర్థమైపోవడం లేదూ!

## ఓటీటీ ఫ్లాట్ ఫామ్స్‌పై దూసుకుపోతున్న 'భగవంత్ కేసరి'

ఓటీటీ ఫ్లాట్ ఫామ్స్ పై ఇప్పుడు రెండు సౌత్ సినిమాలు ఒక రేంజ్ లో దూసుకుపోతున్నాయి. ఇకటి 'భగవంత్ కేసరి' అయితే, రెండవది 'లియో'. బాలకృష్ణ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో 'భగవంత్ కేసరి' రూపొందింది. షైన్ స్క్రీన్ బ్యానర్ పై నిర్మితమైన ఈ సినిమాలో, బాలకృష్ణ – శ్రీలీల తండ్రీ కూతుళు ్లగా నటించారు. అక్టోబర్ 19న థియేటర్లకు వచ్చింది. అనిల్ రావిపూడి ఈ కథను యాక్షన్ తో కూడిన ఎమోషన్స్ తో నడిపించాడు. బాలయ్య పాత్రకి కాజల్ కాంబినేషన్లో కామెడీ టచ్ ఇచ్చాడు. బాక్సాఫీస్ దగ్గర భారీ వసూళ్లను రాబట్టిన ఈ సినిమా, రీసెంటుగా అమెజాన్ ప్రైమ్ లో అందుబాటులోకి వచ్చింది. ఓటీటీ వైపు నుంచి కూడా ఈ సినిమాకి భారీ రెస్పాన్స్ వస్తున్నట్టుగా తెలుస్తోంది. కంటెంట్ లోని ఎమోషన్స్ ఇందుకు కారణమే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇక తమిళంలో విజయ్ చేసిన 'లియో' కూడా ఓటీటీ ఫ్లాట్ ఫామ్ పై ఒక రేంజ్ లో పరిగెడుతోంది. లోకేశ్ కనగరాజ్ ట్రీట్మెంట్ .. భారీతారాగణం .. నిర్మాణ విలువలు ఈ సినిమాకి హైలైట్ గా నిలిచాయి. ఇటీవలే 'నెట్ ఫ్లిక్స్'కి వచ్చిన ఈ సినిమాకి, యూత్ నుంచి మంచి రెస్పాన్స్ ను రాబడుతున్నట్టుగా చెబుతున్నారు. సౌత్ నుంచి ఓటీటీ సెంటర్స్ కి వెళ్లిన కంటెంట్ అక్కడ తన సత్తాను చాటుకుంటూ ఉండటం విశేషం.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038